# మన్నెంలో...

సంపుటి 21 సంచిక 1 జనవరి - మార్చి - 2017



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

## ఎడిటోరియల్ టీం

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
టి. కాంతారావు

## అడ్వైజరీ కమిటీ

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

## చిత్రకారులు

బి. హరి

## ప్రచురణకర్త

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం - 530 045
ఫోన్ : 0891-2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

## ముద్రణ

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2565270


# సంపాదకీయం

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కొత్త ప్రభుత్వాలు ఏర్పడి అప్పుడే మూడేళ్ళు గడిచిపోతున్నది. రెండు రాష్ట్రాల ఆదివాసీలు సంతోషంగా లేరు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగపరంగా ఏర్పాటు చేయవలసిన "గిరిజన శాసన సభ్యుల" సలహామండలి ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. దీనిపై రాష్ట్ర హైకోర్టులో దాఖలైన వాజ్యంలో కోర్టు ప్రభుత్వానికి నోటీసు పంపించింది. రాజ్యాంగపరంగ చేయవలసిన పనులను చేయనప్పుడు ఇక ఆదివాసీలకు రక్షణగా వుండి, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయవలసిన చట్టాలను అమలు చేస్తారా? అనే ప్రశ్న రాకమానదు. సాధారణ ఆదివాసీల పరిస్థితే ఇలావుంటే మరల వారిలో నోరు లేని (నోరు లేని వారిలో నోరు లేనివారు అనవచ్చునేమో) ఆదిమ తెగల ఆదివాసీల పరిస్థితి ఏమిటి? కనుమరుగ గాక ఏమౌతారు? గిరిజన సంక్షేమ శాఖను తీసుకువెళ్లి సాంఘిక సంక్షేమశాఖలో కలిపినప్పుడే "కాళ్ళు తొక్కినప్పుడే తెలిసింది కాపురం చేసే కళ" అన్నట్లుగా కొత్త రాష్ట్రంలో ఆదివాసీల పరిస్థితి ఎలా వుండనున్నదో అర్థమయ్యింది.

2005 డిసెంబరు 13కు ముందు వరసగా మూడు సంవత్సరాలు అటవీభూమిని సాగు చేస్తున్న ఆదివాసీలకు పట్టాల హక్కులు కల్పించాలనే "అటవి హక్కుల చట్టం" ఎక్కడ అమలు కావటం లేదు. కాని వారి సాగులో వున్న భూములలో మొక్కలు పెంచే కార్యక్రమం కోసం వచ్చిన "క్యాంప" బిల్లు మాత్రం వడివడిగా ముందుకు సాగుతుంది. అదే కరువు ప్రాంతాలలో 150 రోజులలో పనిని ఉపాధి హామి కల్పించాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వులు మాత్రం అమలు కావు. ఈ నేపథ్యంలో మార్చి 8న మరో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వచ్చి వెళ్లి పోయింది. కానీ ఆదివాసీ మహిళా హక్కులు ఎలాంటి ప్రగతి లేదు. ఆదివాసీ సమాజాలలో ఆదివాసీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యేకమైనవి. ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాలలో పనిగట్టుకొని చేస్తున్న "టూరిజం" వలన మొదట బలయ్యేది ఆదివాసీ మహిళలలే.

కొత్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆదివాసీ ప్రాంతాలలోని గిరిజనేతర వలసల తీవ్రత పెరిగినట్లుగా స్పష్టంగా కన్పిస్తుంది. మండల కేంద్రాలలో గిరిజనేతరుల సంచారం బాగా పెరిగింది. ఇది ఆదివాసీ ప్రాంతాలు, ముఖ్యంగా ఆదివాసీ మహిళల అస్తిత్వ సమస్యకు పెను ప్రమాదంగా మారే అవకాశం వుంది.

## ఇందులో....


పి.వి.టి.జి.ల ఆవాస హక్కులు ........ 1
కనుమరుగవుతున్న పి.వి.టి.జి.లు ........ 7
చిన్న జగ్గంపేట భూమి సమస్య ........ 11
పర్యావరణ పరివర్తనపై బడి పిల్లలకు అవగాహన తరగతులు ........ 13
ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న 'క్యాంప' బిల్లు ........ 17
గిరిజన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ........ 20
శంకరన్ తాత ఆటల బడులు ........ 23
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ........ 25
ఉపాధి హామి పథకం - సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల అమలు తీరు ........ 27
జీవనోపాధికి సాంప్రదాయ చేతివృత్తులు - సాంకేతిక అనుసంధానం ........ 29
వార్తలు - విశేషాలు ........ 32



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.



# పి.వి.టి.జి.ల ఆవాస హక్కులు

అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) క్రింద ప్రత్యేకంగా వెనుకబడిన లేక సమస్యాత్మక ఆదివాసీ తెగల (పి.వి.టి.జి.ల) ఆవాస హక్కుల ("హ్యాబీటాట్ రైట్స్") గుర్తింపునకు దేశ వ్యాప్తంగా అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, చేపట్టబడుతున్న చర్యలు, ఎదురయ్యే సవాళ్ళు, సమస్యలు, నేర్చుకొన్న పాఠాలు, అనుభవాలు మొదలైన అంశాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందించడం ద్వారా బాధితులకు అవగాహనను పెంచి, వారిని ఈ ప్రక్రియలో చురుకైన భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో సుబ్రత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో 'ఆవాస హక్కులు' (Habitat Rights) అనే పేరుతో ఒక వార్తా పత్రిక ఆగష్టు 2015లో ప్రారంభమైంది. 'మన్నెంలో' పాఠకుల కొరకు ఈ మొదటి సంచికలోని ముఖ్యాంశాలను అనువదించి అందిస్తున్నాము.

ఈ వర్గీకరణ ఒకటి, రెండు ముఖ్య లక్షణాల ఆధారంగా జరిగింది. అవి : ఇంకా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు చేరుకోని దశలోనే జీవిస్తూవుండడం, అంటే నేటికీ సాగుచేయడం తెలియక వేట మరియు ఆహార సేకరణలపైనే ఆధారపడి బ్రతుకుతూ వుండడం, వీరి జనాభా పెరుగుదల ఋణాత్మకంగా లేక సున్నాగా ఉండడం, ఇతర గిరిజన సమూహాలతో పోల్చిచూస్తే అక్షరాస్యత కనిష్ట స్థాయిలో ఉండడం మొదలైనవి.

**ప్రత్యేకంగా వెనుకబడిన ఆదివాసీ తెగలు** (PVTGs)

కేంద్ర ప్రభుత్వం 4వ పంచ వర్ష ప్రణాళిక కాలంలోనే అభివృద్ధి పరమైన అసమానతల దృష్ట్యా దేబర్ కమీషన్ (1960–61) మరియు ఇతర అనేక అధ్యయనాల సిఫార్సుల ఆధారంగా కేంద్ర స్థాయిలో మొత్తం షెడ్యూల్డ్ తెగల్లో 75 తెగలను ప్రత్యేకంగా వెనుకబడిన గిరిజన తెగలు (PVTGs) గా గుర్తించింది. ఈ ఉప-వర్గాన్ని మొదట్లో 'ఆదిమ గిరిజన సమూహం' (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ –PTG) గా పిలిచేవారు. ఈ వర్గీకరణ ఒకటి, రెండు ముఖ్య లక్షణాల ఆధారంగా జరిగింది. అవి : ఇంకా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు చేరుకోని దశలోనే జీవిస్తూవుండడం, అంటే నేటికీ సాగుచేయడం తెలియక వేట మరియు ఆహార సేకరణలపైనే ఆధారపడి బ్రతుకుతూ వుండడం, వీరి జనాభా పెరుగుదల ఋణాత్మకంగా లేక సున్నాగా ఉండడం, ఇతర గిరిజన సమూహాలతో పోల్చిచూస్తే అక్షరాస్యత కనిష్ట స్థాయిలో ఉండడం మొదలైనవి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలోని గిరిజన పరిశోధనా సంస్థ (TRIs) ల సిఫార్సుల మేరకు 1993–94 సం॥ నాటికి దేశం మొత్తం మీద 75 గిరిజన తెగలను కేంద్రం పి.టి.జి. జాబితాలో చేర్చింది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే, అత్యధిక పి.వి.టి.జి. తెగలు ఒడిస్సాలో 13 ఉన్నాయి.

**అటవీ హక్కుల చట్టం పి.వి.టి.జి. లకు కల్పించిన హక్కులు**

చారిత్రాత్మకమైన అటవీ హక్కుల చట్టం, 2006 దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా పి.వి.టి.జి.ల అటవీ మరియు ఆవాస హక్కుల ('హాబిటాట్ రైట్స్') గుర్తింపుకు ఒక అవకాశం కల్పించింది.

అర్థాంగి అలుక, బోనులో ఎలుక

ఈ చట్టంలోని సెక్షన్ 2 (h) క్రింద, సంప్రదాయబద్ధమైన ఆవాస ప్రాంతాలు అంటే, రిజర్వు ఫారెస్ట్ మరియు రక్షిత అటవీ భూములు, ఇతర ఆవాస ప్రాంతాలతో సహా ఆదిమ గిరిజన సమూహాలు (పి.టి.జి.), ఇంకా వ్యవసాయ దశకు చేరుకోని (ప్రీ-అగ్రికల్చరల్) మానవ సమూహాలు, ఇతర అటవీప్రాంత షెడ్యూల్డ్ తెగలు నివాసం ఉంటున్న ప్రాంత మంతటినీ 'హాబిటాట్' (ఆవాస ప్రాంతం) గానే నిర్వచించింది. ఈ నిర్వచనం ద్వారా కేవలం పి.టి.జి.లు మరియు ఇంకా వ్యవసాయ దశకు చేరుకోని కమ్యూనిటీలకే కాకుండా, ఇతర ఎస్.టి.లకు కూడా ఆవాస హక్కుల గుర్తింపు విస్తరించింది. 2012 సంవత్సరంలో విడుదలైన ఎఫ్.ఎ.క్యూ (FAQ) ఆధారంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ నిర్వచన పరిధిని మరియు విస్తృతిని మరింత పెంచింది.

"కమ్యూనిటీకి ఆయా ఆవాసాలపై పూర్తి హక్కును కల్పించాలి, ముఖ్యంగా నివాసం, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు ఇతర అనేక అవసరాల కోసం పి.టి.జి.లచే సంప్రదాయబద్ధంగా ఎప్పటి నుండో వినియోగించబడుతున్న భూ భాగాలన్నిటిపైనా వారి హక్కులను గుర్తించాలి. ఆవాస హక్కులు (హ్యాబీటాట్ రైట్స్) కొన్ని సార్లు ఇతర ప్రజల (కమ్యూనిటీల) అటవీ మరియు ఇతరత్రా హక్కులకు భంగం కలిగిస్తే కలిగించవచ్చు కూడా."

సెక్షన్-3 (e), ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్ (PTGs), ప్రీ-అగ్రికల్చరల్ కమ్యూనిటీలకు నివాస హక్కులతో పాటు తమ ఆవాసంపై పూర్తి హక్కును (కమ్యూనిటీ టెన్యూర్స్) గుర్తిస్తుంది.

" కమ్యూనిటీకి ఆయా ఆవాసాలపై పూర్తి హక్కును కల్పించాలి, ముఖ్యంగా నివాసం, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు ఇతర అనేక అవసరాల కోసం పి.టి.జి.లచే సంప్రదాయబద్ధంగా ఎప్పటి నుండో వినియోగించబడుతున్న భూ భాగాలన్నిటిపైనా వారి హక్కులను గుర్తించాలి. ఆవాస హక్కులు (హ్యాబీటాట్ రైట్స్) కొన్ని సార్లు ఇతర ప్రజల (కమ్యూనిటీల) అటవీ మరియు ఇతరత్రా హక్కులకు భంగం కలిగిస్తే కలిగించవచ్చు కూడా."

**ఆవాస హక్కుల ('హాబిటాట్ రైట్స్') పై జాతీయ స్థాయి పరిశోధన :**

ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) సహకారంతో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2014లో "అటవీ హక్కుల చట్టం క్రింద పి.వి.టి.జిల (PVTGs) ఆవాస హక్కుల గుర్తింపునకు అవసరమైన యంత్రాంగాలేమిటి" అనే అంశంపై ఒక పరిశోధనాత్మక అధ్యయనాన్ని జాతీయ స్థాయిలో చేపట్టింది. ఈ అధ్యయనం, హ్యాబిటాట్ రైట్స్ గుర్తింపుకు, అలాగే చట్టం క్రింద గల వివిధ కమిటీల పాత్రలు, బాధ్యతలను నిర్ణయించడానికి ఒక ప్రక్రియను ప్రతిపాదించింది.

ఈ అధ్యయనం ప్రతిపాదించిన మార్గదర్శక సూత్రాలను ఉపయోగించి, ఈ ప్రక్రియను చేపట్టడానికి ముందు, దేశంలో గల ఈ మొత్తం 75 పి.వి.టి.జి.లలో దేనికదే భౌగోళికంగా, సామాజికంగా మరియు సాంస్కృతికంగా ఎంతో భిన్నమైనదనే సంగతిని ఎట్టి పరిస్థితుల్లోను మనం మర్చిపోకూడదు. కాబట్టి వీరి ఆవాస హక్కుల గుర్తింపు ప్రక్రియలో చేపట్టే విధానం అందరినీ ఒకే గాటన కట్టేలా ఉండకూడదు. ఈ ప్రక్రియను ప్రాథమికంగా ఈ గైడ్ లైన్స్ ఆధారంగా చేపట్టినప్పటికీ, క్రమేపీ స్థానిక పరిస్థితులు, సమస్యల ఆధారంగా దీనిలో మార్పులు, చేర్పులు చేయడం తప్పనిసరి, అయితే దీనివల్ల ఎప్పటి నుండో అమలులోవున్న సనాతన సాంస్కృతిక, ఆచార సంప్రదాయలకు ఎంతమాత్రం భంగం కలుగరాదు.

ఈ చట్టం క్రింద కల్పించబడిన ఆవాస హక్కుల (హ్యాబిటాట్ రైట్స్) పట్ల అత్యున్నత స్థాయి ప్రభుత్వ అధికారులతో సహా ఎఫ్.ఆర్.ఎ. క్రింద ఏర్పాటైన వివిధ కమిటీల సభ్యులలో ఎవరికీ సరైన అవగాహన లేదు.

**అమలుకు సంబందించి కీలకాంశాలు మరియు సవాళ్ళు :**

- ఈ చట్టం క్రింద కల్పించబడిన ఆవాస హక్కుల (హ్యాబిటాట్ రైట్స్) పట్ల అత్యున్నత స్థాయి ప్రభుత్వ అధికారులతో సహా ఎఫ్.ఆర్.ఎ. క్రింద ఏర్పాటైన వివిధ కమిటీల సభ్యులలో ఎవరికీ సరైన అవగాహన లేదు.
- ఆవాస హక్కుల గుర్తింపునకు సంబందించి గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇంతవరకూ ఎలాంటి మార్గదర్శక సూత్రాలను విడుదల చేయలేదు.
- ఆదివాసీలు తమ ప్రాంతంలో తాము కలిగివున్న వివిధరకాల సెటిల్మెంట్స్ సంబందించి చేసుకొనే అర్జీల (క్లైమ్స్) విషయంలో వారి హక్కుల నిర్ధారణకు పాటించాల్సిన పద్ధతిపై ఎవరికీ స్పష్టత లేదు.



- హక్కుల గుర్తింపు ప్రక్రియలో ఇంతవరకూ కేవలం అటవీ దస్త్రాల (రికార్డ్స్) పైనే ఎక్కువగా ఆధారపడే అలవాటు వుంది, అయితే ఇవి ఎప్పుడూ ముఖ్యంగా పి.వి.టి.జి.ల విషయంలో అసంబద్ధంగానే వుంటాయి. ఎందుకంటే సాధారణంగా వీరి హక్కులు, కార్యకలాపాలు ఏవీ కూడా ఈ దస్త్రాల్లో కానీ, మరో చోట కానీ (గజిటీర్లు, మానవ శాస్త్ర అధ్యయనాలు, ప్రభుత్వ రికార్డులు మొ॥ వాటిలో) ఎప్పుడూ నమోదు కానేకావు.
- చట్ట నియమం 12 (b) 1 ప్రకారం ఆయా పి.వి.టి.జి.ల (PVTG) సంప్రదాయక సంస్థలతో సంప్రదించి, వారి ఆవాస హక్కుల గుర్తింపు ప్రక్రియను చేపట్టేందుకు డి.ఎల్.సి. (DLC) లు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు.
- పి.వి.టి.జి. ల హక్కులను గుర్తించడానికి అధికారులు ఈవిధమైన విముఖతను చూపడానికి ఏవేవో ప్రయోజనాలు ఒక కారణమైతే, పి.వి.టి.జి.లు మరియు ఇతర కమ్యూనిటీలు, వ్యక్తుల హక్కుల నిర్ధారణలో ఎదురయ్యే చిక్కు ముడులను పరిష్కరించడంలో వీరికి సరైన అవగాహన లేకపోవడం మరొక ముఖ్య కారణం.
- అటవీ భూముల విషయం తప్పించి, వీరి ఆవాస పరిధిలోకి వచ్చే ఇతర రకాల భూముల విషయంలో కూడా సంబంధిత అధికారులకు స్పష్టత లేదు.
- ఏదైనా ఒక పి.వి.టి.జి. యొక్క ఆవాసం, తమ పరిపాలనా మరియు రాజకీయ పరిధులనుదాటి వున్న పక్షంలో ఉదాహరణకు అది ఒకటి కంటే ఎక్కువ డి.ఎల్.సి.ల లేక ఎస్.ఎల్.ఎమ్.సి. ల పరిధిలో ఉన్నప్పుడు వారి హక్కులను గుర్తించడమెలాగో అధికారులకు స్పష్టత లేదు.

హక్కుల గుర్తింపు ప్రక్రియలో ఇంతవరకూ కేవలం అటవీ దస్త్రాల (రికార్డ్స్) పైనే ఎక్కువగా ఆధారపడే అలవాటు వుంది, అయితే ఇవి ఎప్పుడూ ముఖ్యంగా పి.వి.టి.జి.ల విషయంలో అసంబద్ధంగానే వుంటాయి.

ఏదైనా ఒక పి.వి.టి.జి. యొక్క ఆవాసం, తమ పరిపాలనా మరియు రాజకీయ పరిధులనుదాటి వున్న పక్షంలో ఉదాహరణకు అది ఒకటి కంటే ఎక్కువ డి.ఎల్.సి.ల లేక ఎస్.ఎల్.ఎమ్.సి.ల పరిధిలో ఉన్నప్పుడు వారి హక్కులను గుర్తించడమెలాగో అధికారులకు స్పష్టత లేదు.

**ఆవాస హక్కుల గుర్తింపు ప్రక్రియ : కుటియా కొంధులపై జరిపిన ఒక పరిశీలన (కేస్ స్టడీ)**

ఒడిశా రాష్ట్రంలో నేడు రాయగడ, కలహండి, బౌధ్, కోరాపుట్ మరియు కంధమాల్ జిల్లాలుగా పిలువబడుతున్న ప్రాంతమంతా ఒకప్పుడు కంథాస్ తెగవారు ఎక్కువగా నివసించేవారు, వీరు నిజానికి ఆర్యుల కంటే ముందు నుండే వేల సంవత్సరాలుగా ఇక్కడ జీవిస్తున్న ప్రోటో–ఆస్ట్రలాయిడ్ సమూహానికి చెందిన, పురాతన గోండిడ్ తెగవారని కొందరు శాస్త్రకారులు భావిస్తారు. ఒడిశాలో ఉండే ఈ కంథాస్ గిరిజనులు తిరిగి మూడు తెగలుగా విభజింపబడ్డారు కుటియా, డొంగారియా మరియు దేశీయా. ఈ మూడూ షెడ్యూల్డ్ తెగల జాబితాలో స్థానం పొందగా, కుటియా, డొంగారియా తెగలు పి.వి.టి.జి.లుగా కూడా గుర్తించబడ్డాయి. కుటియా కోంధ్స్, కంధమాల్ జిల్లా, బాలిగూడ సబ్–డివిజనులోని కోటగర్హ్, తుముడిబంధ్ తాలూకాల్లోనూ, అలాగే నియాంగిరి పర్వత (డొంగారియా కోంధుల పవిత్ర ప్రదేశం) పాద ప్రాంతంలోనూ ఎక్కువగా కనిపిస్తారు. డొంగారియా తెగ కూడా అదే జిల్లాలో, కాకపోతే పర్వత శిఖర ప్రాంతాల్లో ఎక్కువగా నివశిస్తుంది. దేశీయా తెగ మాత్రం గిరిజనేతరులతో కలసి మైదాన ప్రాంతాల్లో నివశిస్తుంది. కుటియా కొంధులు ఎనభై నాలుగు మంది దేవతలను పూజిస్తారు, 'సాపన్ గడ' (ఒక పవిత్ర లోయ, ఇక్కడే ఈ తెగ పుట్టిందని నమ్ముతారు) ముఖ్య దేవత, వీరి గ్రామ దేవత ధరణి పెను లేక భూదేవి. వీరు తమ మాతృ భాష అయిన 'కుయి' మాట్లాడతారు. వీరిలో ఎక్కువ మంది మగవారికి ఒడియా కూడా తెలుసు.



ఒంటి కాలివాడు, లావంటి తలకాయ వాడు, ఆకులన్నీ మేయు మొనగాడు, రాజుల సభలోన రంజిల్లుచుండు? (గంటం)

**వీరి ఆవాస హక్కుల గుర్తింపునకు ఒక ప్రారంభ ప్రయత్నం :**

ఎఫ్.ఆర్.ఎ. క్రింద కుటియా కొంధుల ఆవాస హక్కుల గుర్తింపుకు సంబంధించి కంధమాల్ జిల్లా డి.ఎల్.సి.2014 ఆగస్టులో ఒక సమావేశం నిర్వహించింది, దానికి కొనసాగింపుగా స్థానిక ఎన్.జి.ఒ.లు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ITDA) అధికారులు మరియు జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో మరొక సమావేశం జరిగింది. దీనిలో అర్జీల (క్లైమ్స్) పరిష్కార ప్రక్రియలో పాటించాల్సిన మార్గదర్శక సూత్రాలు మరియు పద్ధతులపై చర్చ జరిగింది. ఈ సందర్భంలో బెల్గార్హ్ లోని కుటియా కొంధు యువత మరియు సంప్రదాయ పెద్దలతో సంప్రదింపుల నిమిత్తం ఒక రెండు రోజుల సదస్సు సెప్టెంబర్ (2014)లో నిర్వహించాలని నిర్ణయించబడింది. ఈలోపు అసలు 'ఆవాసం' (హ్యాబిటాట్) అంటే ఏమిటని వారు భావిస్తున్నారో తెలుసుకొనేందుకు ఒక అధ్యయనం జరిగింది, ఈ అధ్యయనంలో, వివిధ తెగలకు చెందిన అనేక చిన్న చిన్న ఆవాసాలన్నీ కాలక్రమంలో ఒకటిగా కలసిపోయి నేటి పెద్ద ఆవాసాలు ఏర్పడిన సంగతిని స్పష్టమైంది.


ఎఫ్.ఆర్.ఎ. క్రింద కల్పించబడిన ఆవాస హక్కులపై కమ్యూనిటీకి అవగాహనను పెంచడంతోపాటు, వీటి గుర్తింపు ప్రక్రియలో కచ్చితంగా పాటించాల్సిందిగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖను కోరుతూ ప్రతిపాదించబడిన మార్గదర్శక సూత్రాలపై వీరితో చర్చించడమే.


**సర్వేతో పాటుగా సంప్రదాయ పెద్దలతో సంప్రదింపులు :**

కుటియా కొంధు తెగల ఆవాస హక్కుల గుర్తింపునకు స్థానిక ఎన్.జి.ఒ. సేవా భారతి ఆఫీసులో ముందిగర్హ్ గ్రామంలో మొదటి కన్సల్టేషన్ జరిగింది, దీనికి ఐ.టి.డి.ఎ., అటవీ శాఖ మరియు కుటియా కొంధు అభివృద్ధి సంస్థల అధికారులు, స్థానిక ఎన్.జి.ఒ.లు వసుంధర, సేవా భారతి & నిర్మాణ్ ప్రతినిధులు, ఎక్కువ మంది కొంధులు నివశిస్తున్న కంధమాల్ జిల్లాకు చెందిన తుమ్మిడిబంధ, కొత్తగర్హ్ తాలూకాల నుండి 7(5+2) గ్రామ పంచాయతీల కమ్యూనిటీ ప్రజలతో సహా మొత్తం 40 మంది సభ్యులు హాజరయ్యారు.

**ఈ సదస్సు ముఖ్య లక్ష్యం :**

ఎఫ్.ఆర్.ఎ. క్రింద కల్పించబడిన ఆవాస హక్కులపై కమ్యూనిటీకి అవగాహనను పెంచడంతోపాటు, వీటి గుర్తింపు ప్రక్రియలో కచ్చితంగా పాటించాల్సిందిగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖను కోరుతూ ప్రతిపాదించబడిన మార్గదర్శక సూత్రాలపై వీరితో చర్చించడమే.

ఈ సదస్సులో కమ్యూనిటీ నుండి వారి 'ఆవాస' (హ్యాబీటాట్) ప్రాథమిక సమాచారమంతా, ఉదాహరణకు వారి ఆవాసాల నిర్మాణం, స్థితిగతులు, అటవీ ఆధారిత, వనరులు, వ్యవసాయం, సంస్కృతి, జీవావరణం మరియు వారి సంప్రదాయ సంస్థలు మొదలైన వాటన్నిటి వివరాలు సేకరించి, భద్రపరచడమైంది. ఈ సందర్భంగా, క్లైమ్స్‌కు సంబంధించిన మొత్తం ప్రక్రియలో అంటే సంప్రదాయ పెద్దల గుర్తింపు, అక్కడి వివిధ తెగలు, వారి వారి ఆవాసాలు, స్థావరాలు, భౌగోళిక ప్రాంతం, ఇతర వివరాలు, సర్వేతో సహా కమ్యూనిటీకి అవసరమయ్యే ప్రతి ఒక్క సహకారాన్ని వారికి అందించాలనే ఉద్దేశ్యంతో ఒక బృందం ఏర్పాటైంది. అలాగే 21 మంది సర్వేయర్లను ఎంపిక చేసి, వారి సహాయంతో చాలా వరకూ పనిని పూర్తి చేయడం కూడా జరిగింది.


ఆయా కమ్యూనిటీల ఆవాస / ప్రాదేశిక ప్రాంతం (టెరిటోరియల్) అనే భావనను అర్థం చేసుకోవడానికి ఎంతో లోతైన పరిశోధన, ప్రజలతో గట్టి సత్సంబంధాలు అవసరమయ్యాయి, నిజానికి దీన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే, 'ఆవాస హక్కుల'ను క్లైమ్ చేయాలంటే ముందుగా ఆయా తెగల మధ్య వుండే సాంస్కృతిక, సామాజిక, జీవావరణ మరియు ఆర్థిక సంబంధాలను అర్థం చేసుకోవడం చాలా అవసరం.


**'హ్యాబీటాట్' భావనను సరిగా అర్థంచేసుకొని, గుర్తించడం :**

ఆయా కమ్యూనిటీల ఆవాస / ప్రాదేశిక ప్రాంతం (టెరిటోరియల్) అనే భావనను అర్థం చేసుకోవడానికి ఎంతో లోతైన పరిశోధన, ప్రజలతో గట్టి సత్సంబంధాలు అవసరమయ్యాయి, నిజానికి దీన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే, 'ఆవాస హక్కుల'ను క్లైమ్ చేయాలంటే ముందుగా ఆయా తెగల మధ్య వుండే సాంస్కృతిక, సామాజిక, జీవావరణ మరియు ఆర్థిక సంబంధాలను అర్థం చేసుకోవడం చాలా అవసరం.



ఈ క్రమంలో కుటియా కోంధ్ సమూహం అనేది విభిన్న ప్రాంతాలలో విస్తరించివున్న అనేక చిన్న చిన్న అనువంశిక విభాగాలతో (క్లైన్ టెరిటరీస్) కూడిన ఒక అతి పెద్ద సమూహమని తెలిసింది. (ఇది కొన్ని 'పదార్స్' యొక్క

కలయిక, పదార్ అనేది ఒకటి లేక అంతకంటే ఎక్కువ కొండల మధ్య విస్తరించివుండే ఒక ప్రత్యేక సాంస్కృతిక భౌగోళిక ప్రాంతం, 'ధరణి పెన్ను' దీని అధిష్ఠాన దేవత.) ఈ అవగాహన ద్వారా సర్వే చేయడం, అలాగే వివిధ అనువంశిక సమూహాలు, వాటి ప్రాదేశిక ప్రాంతాల గుర్తింపు తేలిక అయ్యింది. ఇప్పటి వరకూ 22 రకాల వేరు వేరు అనువంశిక తెగలు (క్లేన్ గ్రూప్స్), వాటిలోని ఉప-తెగలు, వాటికి ప్రత్యేకించబడిన వేరు వేరు భౌగోళిక ప్రాంతాలను నమోదు చేయడం జరిగింది, ఉదాహరణకు సుంద్రుక వంశా (clan) నికి చెందిన వివిధ తెగలు రెండు వేరు వేరు పంచాయతీలకు చెందిన దేసుఘటి మరియు దుపి అనే రెండు గ్రామాల్లో తమ సొంత భౌగోళిక ప్రాంతాలలో వంశ పారంపర్యంగా నివశిస్తున్నాయి.

'కుటియా కొంధ్' తెగకు సంబంధించినంత వరకూ తమ వంశస్తులంతా కలసి నివశించే ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతమే (క్లేన్ టెరిటరి) వారి ప్రాధమిక ఆవాసమని (హ్యాబీటాట్) అధ్యయనంలో తెలిసింది. అయితే ఈ క్లేన్ టెరిటరిలో కేవలం తమ అనువంశిక తెగవారు మాత్రమే నివాసం వుండరు. సాధారణంగా వీరితో పాటు ఇతర వంశాల తెగలు, వేరే తెగలవాళ్ళు, కొన్నిసార్లు గిరిజనేతరులతో సహా కలిసే ఉంటారు. వీరంతా తరతరాలుగా పరస్పర అనుబంధాలు, అన్యోన్యతల మధ్య ఎంతో సామరస్యంగా జీవిస్తుంటారు.

'కుటియా కొంధ్' తెగకు సంబంధించినంత వరకూ తమ వంశస్తులంతా కలసి నివశించే ఒక ప్రత్యేక భౌగోళిక ప్రాంతమే (క్లేన్ టెరిటరి) వారి ప్రాధమిక ఆవాసమని (హ్యాబీటాట్) అధ్యయనంలో తెలిసింది. అయితే ఈ క్లేన్ టెరిటరిలో కేవలం తమ అనువంశిక తెగవారు మాత్రమే నివాసం వుండరు. సాధారణంగా వీరితో పాటు ఇతర వంశాల తెగలు, వేరే తెగలవాళ్ళు, కొన్నిసార్లు గిరిజనేతరులతో సహా కలిసే ఉంటారు. వీరంతా తరతరాలుగా పరస్పర అనుబంధాలు, అన్యోన్యతల మధ్య ఎంతో సామరస్యంగా జీవిస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే, జి.పి.ఎస్. యంత్రాలను (రెవిన్యూ, అటవీ రికార్డులను కూడా) ఉపయోగిస్తూ, కుల పెద్దలు, గ్రామ సభలను సంప్రదించి, వారి భాగస్వామ్యంతోనే వివిధ వంశాల తెగల (క్లేన్ టెరిటరి) భౌగోళిక ప్రాంతాల పటాల తయారీ ప్రక్రియను నిర్వాహకులు చేపట్టడం, కొన్నిటికి పటాలను (మ్యాప్స్) సిద్ధం చేయడం జరిగింది.

("మా ఆవాసమే (హ్యాబిటాట్టే) మాకు నిజమైన గుర్తింపు, మా దేవత, మా కొండ, మా అడవి, చెప్పాలంటే మా బ్రతుక్కు అవసరమైన ప్రతీ ఒక్కటీ అందులోనే ఉంటాయి." - **పిచులా మాఝీ**)

**కుటియా కోంధ్ తెగ సంప్రదాయ పెద్దలతో రెండవ విడత సంప్రదింపులు :**

వివిధ అనువంశిక తెగలను, వారి వారి సంప్రదాయ పెద్దలను మరియు వారి భౌగోళిక సరిహద్దులను గుర్తించడం అంత తేలికైన పని కాదు, చాలా సమయం పట్టే కార్యక్రమం. ఆవాస ప్రాంతం (హ్యాబిటాట్) అందుబాటులో లేకపోవడం, ఒకే ప్రాంతం ఎక్కువ గ్రామ సభల పరిధిలో వుండడం, గౌణ (సెకండరీ) సమాచారం ఎక్కడా లభించకపోవడం మొదలైనవి అనేకం ఇందుకు కారణాలు.

సంప్రదాయ పెద్దలతో సంప్రదింపులు సందర్భంగా, కొన్ని వంశాల తెగల (క్లేన్ టెరిటరీల) పెద్దలు, క్లైమ్స్ ప్రక్రియ ఆయా అనువంశిక తెగల (క్లేన్ టెరిటరీ) స్థాయిలోనే ప్రారంభం కావాలని సూచించారు, కానీ వంశాల (క్లేన్స్) వారీగా తెగలన్నిటిని పూర్తి సమాచారంతో గుర్తించడమంటే చాలా పెద్ద పని.

సంప్రదాయ పెద్దలతో సంప్రదింపులు సందర్భంగా, కొన్ని వంశాల తెగల (క్లేన్ టెరిటరీల) పెద్దలు, క్లైమ్స్ ప్రక్రియ ఆయా అనువంశిక తెగల (క్లేన్ టెరిటరీ) స్థాయిలోనే ప్రారంభం కావాలని సూచించారు, కానీ వంశాల (క్లేన్స్) వారీగా తెగలన్నిటిని పూర్తి సమాచారంతో గుర్తించడమంటే చాలా పెద్ద పని. ఎందుకంటే ఇంత సువిశాల ప్రాంతం లోపల 100కు పైబడి క్లేన్ టెరిటరీలు వున్నాయి, వీటిలో దాదాపుగా 168 ఆవాసాలు / సెటిల్మెంట్స్ విస్తరించి ఉన్నాయి.

ముందు ఒక్కొక్క క్లేన్ టెరిటరీపై క్లైమ్స్ నిర్ధారించి, ఆ తరువాత వాటన్నిటిని క్రోడీకరించి మొత్తం ఆవాసానికి సంబంధించిన ఒక ఉమ్మడి క్లైమ్ చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ ఆలోచన గురించి ఇతర సాంప్రదాయ పెద్దలు, స్థానిక ఎన్.జి.ఒ.లు, నిపుణులు మరియు డి.ఎల్.సి.తో సంప్రదించిన మీదట అంతిమంగా ఈ ప్రక్రియను అనువంశిక తెగల (క్లేన్) వారిగానే ప్రారంభించినప్పటికీ, వివిధ అనువంశిక తెగలు, వారి వారి ప్రాదేశిక ప్రాంతాలను నిర్ణయించేటప్పుడు కేవలం సర్వేలో సేకరించిన సమాచారంపైనే ఆధారపడకుండా ఆయా ప్రాంతాల తెగల పెద్దలతో సంప్రదింపులు,



**నాకోడి, కుంపటి లేకపోతే ఎట్లా తెల్లవారుతుందో చూస్తాను అన్నదట**

అభిప్రాయాల సేకరణ, అంగీకారం మొదలైన ప్రక్రియలన్నీ జరిపి, చివరిగా ఆ ప్రత్యేక భౌగోళిక ప్రాంతం (క్లేన్ టెరిటరీ) లోపల గ్రామసభను ఏర్పాటు చేసి, ఆయా తెగల హక్కులను నిర్ధారించాలని నిర్ణయించడమైంది.

**ఈవిధంగా కుటియా కొంధ్ హ్యాబిటాట్ రైట్స్ గుర్తింపు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుంది.**

**ఈమధ్యనే ఆవాస హక్కులపై ఆ మంత్రిత్వ శాఖ (MoTA) విడుదల చేసిన వివరణ లేఖలోని ముఖ్యాంశాలు :**

1. ఈ లేఖ 'హ్యాబిటాట్' పదానికి పూర్తి వివరణ ఇచ్చింది. ఈ పదాన్ని హిందీలో సాధారణంగా 'ఇల్లు' లేక 'నివాసం' అని అర్థాన్నిచ్చే 'ఆవాస్'గా అనువాదం చెసారు. అయితే దీన్ని ఎక్కువ మంది సరిగా అర్థం చేసుకోకపోవడం (అపార్థం చేసుకోవడం) వల్ల గందరగోళ పరిస్థితి ఏర్పడింది. 'హ్యాబిటాట్' అంటే 'ఇందిరా ఆవాస యోజన క్రిందో, మరో పథకం క్రిందో కేవలం గృహ వసతి కల్పించడంగానే చాలా రాష్ట్రాలు భావించాయి.

2. పి.టి.జి.లచే సంప్రదాయబద్ధంగా ఎప్పటి నుండో ముఖ్యంగా నివాసం, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, మత మరియు ఇతర అనేక అవసరాల కోసం వినియోగించ బడుతున్న భూ భాగాలన్నిటిపైనా కమ్యూనిటీకి పూర్తి యాజమాన్య హక్కు కల్పనను 'హ్యాబిటాట్' పద పరిధిగా తీసుకోవచ్చని లేఖ స్పష్ట పరిచింది. పైగా పి.టి.జి. ల ఆవాసాలు (హ్యాబిటాట్స్) కొన్నిసార్లు అటవీ మరియు ఇతర కమ్యూనిటీల అధికారాలకు / హక్కులకు విఘాతం కలిగిస్తే కలిగించవచ్చునని కూడా స్పష్టమైంది.

3. అటవీ హక్కుల నిబంధనలలోని 8వ నిబంధన (6.9.2012 సవరణ) జిల్లా స్థాయి కమిటీ (DLC) పాత్రను మరింత పెంచుతూ, చట్ట స్ఫూర్తి మరియు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నిజంగా ఆదిమ గిరిజన సమూహాలు (పి.టి.జి.), పశువులు మేపుకొనేవారు మరియు సంచార జాతుల ప్రయోజనాలు నెరవేరుతున్నాయో, లేదో పర్యవేక్షించే బాధ్యతను కూడా దీనికి అప్పగించింది. అటవీ హక్కుల నిబంధన 12 (B) (1) ప్రకారం పి.టి.జి.ల ప్రత్యేక వెనుకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకొని, డి.ఎల్.సి. ఆయా సంప్రదాయ సంస్థలను సంప్రదించి, అవసరమైతే సంబంధిత గ్రామ సభల ముందు వారి క్లైమ్స్ ఫైల్‌కు సహకరించాలి.

4. ఒకవేళ ఇప్పటికే పి.వి.టి.జి.ల క్లైమ్స్ ఫైల్ చేసివుంటే, వారి హక్కుల గుర్తింపు నిర్ధారణకు ఆయా ప్రాంతాల మ్యాపుల ఏర్పాటుతో సహా ఆయా దశల్లో అవసరమైన అన్ని చర్యలనూ డి.ఎల్.సి. చేపట్టాలి.

5. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు, పి.వి.టి.జి.ల ఆవాస హక్కుల గుర్తింపునకు చేయవలసిన అన్ని రకాల ప్రయత్నాలు తప్పక చేపట్టాలి. గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు వారు ఎప్పటికప్పుడు సమర్పించే నివేదికలలో హక్కుల గుర్తింపునకు తాము తీసుకున్న చర్యలను తెలియపరచాలి.

హ్యాబిటాట్ రైట్స్ పత్రిక సౌజన్యంతో
**(స్వేచ్ఛానువాదం: ఎల్. మల్లిక్)**

**పి.టి.జి.లచే సంప్రదాయబద్ధంగా ఎప్పటి నుండో ముఖ్యంగా నివాసం, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, మత మరియు ఇతర అనేక అవసరాల కోసం వినియోగించ బడుతున్న భూ భాగాలన్నిటిపైనా కమ్యూనిటీకి పూర్తి యాజమాన్య హక్కు కల్పనను 'హ్యాబిటాట్' పద పరిధిగా తీసుకోవచ్చని లేఖ స్పష్ట పరిచింది.**

**అటవీ హక్కుల నిబంధనలలోని 8వ నిబంధన (6.9.2012 సవరణ) జిల్లా స్థాయి కమిటీ పాత్రను మరింత పెంచుతూ, చట్ట స్ఫూర్తి మరియు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నిజంగా ఆదిమ గిరిజన సమూహాలు (పి.టి.జి.), పశువులు మేపుకొనేవారు మరియు సంచార జాతుల ప్రయోజనాలు నెరవేరుతున్నాయో, లేదో పర్యవేక్షించే బాధ్యతను కూడా దీనికి అప్పగించింది.**





# కనుమరుగవుతున్న పి.వి.టి.జి.లు

రాజకీయ, ఉద్యోగ విషయాలలో పివిటిజిలు ఇతర అభివృద్ధి చెందిన గిరిజనులతో పోటీ పడలేక వెనుక వరుసలోనే ఉండిపోవలసి వస్తున్నది. గిరిజన సంక్షేమ శాఖ వెనుకబడిన గిరిజన జాతులకు ప్రతిభా కళాశాలల్లో ప్రత్యేకంగా సీట్లు కేటాయిస్తూ నోటిఫికేషన్‌ను 2006లో జారీ చేసింది. రాజ్యాంగ విరుద్ధమని సుగాలీ సంక్షేమ సంఘం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గిరిజనులుగా రాజ్యాంగ పరంగా ఎస్.టి జాబితా ప్రకటించిన తర్వాత అందులో ప్రత్యేకంగా కేటగిరీగా పేర్కొంటూ విద్యాపరంగా రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్‌ను కొట్టి వేసింది. నోటిఫైడ్ గిరిజనులలో ప్రభుత్వ ఉత్తర్వులతో వర్గీకరణ సాధ్యపడదనేది న్యాయస్థానాల తీర్పు. అందువల్ల పివిటిజిలకు ప్రత్యేక రాజ్యాంగ హక్కులు ఏమీ లేకపోవడంతో ఇతర గిరిజనులతో సమంగా అభివృద్ధి పథంలో పోటీపడలేకపోతున్నారు.

భారత రాజ్యాంగం 342 అధికరణ కొన్ని జాతులను షెడ్యూల్ ట్రైబ్‌గా ప్రకటించే అధికారాన్ని రాష్ట్రపతికి ఇచ్చింది. అలా ప్రకటించిన గిరిజనులకు ప్రత్యేక రాజ్యాంగ వసతులు, హక్కులు ఉంటాయి. అయితే ఆ గిరిజన జాతులలోనే కొన్ని అభివృద్ధిలో తోటి వారితో సమానంగా లేని స్థితిని గిరిజన అభివృద్ధి పథకాల అమలుపై నియమించిన షీలూ కమిటీ 1969లోనే గుర్తించింది. గిరిజన జాతుల మధ్య అభివృద్ధిలో సమతూకం దెబ్బతిన్నదని గ్రహించిన ప్రభుత్వం ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలం (1975)లో ఆదిమ జాతుల అభివృద్ధి పట్ల దృష్టి సారించింది. ఆదిమ వాస జాతి అనే వదం గౌరవప్రదంగా లేదని వారిని ప్రత్యేక సమస్యాత్మక గిరిజన జాతులుగా (Particularly Vulnerable Tribal Group) పిలవాలని దరిమిలా జాతీయ గిరిజన విధాన ముసాయిదాలో (2006) ప్రభుత్వం పేర్కొంది. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1997-2002) ఆకలితో అలమటిస్తూ, అనారోగ్యం ఇతర సమస్యలతో బాధపడుతున్న వారి కోసం నూరు శాతం కేంద్ర ప్రభుత్వ సాయంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేసింది. ప్రత్యేక సమస్యాత్మక గిరిజన జాతుల (పి.వి.టి.జి) అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసిన కృషి అత్యంత అల్పంగా ఉందని కార్మిక, సంక్షేమ విషయాలపై ఏర్పరచిన పార్లమెంట్ స్థాయీ కమిటీ నివేదిక (2002) పేర్కొంది. పి.వి.టి.జి ల జనాభా

**గిరిజనులుగా రాజ్యాంగ పరంగా ఎస్.టి జాబితా ప్రకటించిన తర్వాత అందులో ప్రత్యేకంగా కేటగిరీగా పేర్కొంటూ విద్యాపరంగా రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు గిరిజన సంక్షేమ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్‌ను కొట్టి వేసింది. నోటిఫైడ్ గిరిజనులలో ప్రభుత్వ ఉత్తర్వులతో వర్గీకరణ సాధ్యపడదనేది న్యాయస్థానాల తీర్పు. అందువల్ల పివిటిజిలకు ప్రత్యేక రాజ్యాంగ హక్కులు ఏమీ లేకపోవడంతో ఇతర గిరిజనులతో సమంగా అభివృద్ధి పథంలో పోటీపడలేకపోతున్నారు.**



**ఓరోరి లచ్చన్న ఒళ్ళంతా గిచ్చన, కారాకు పచ్చన కండ తియ్యన? (సీతాఫలం)**

లెక్కలు సరైనవిగా లేవని, ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఆ జాతులను జాబితా సంఖ్య నుంచి తగ్గించక పోవడం అంటే ప్రభుత్వ విధానాలలో డొల్లతనం బయట పడుతున్నదని కూడా పేర్కొంది. అందువల్ల పదవ పంచవర్ష ప్రణాళిక (2002-2007) లో పి.వి.టి.జి.ల మనుగడ, రక్షణ, అభివృద్ధి అనే అంశాలకు ప్రాధాన్యతనిస్తూ జాతీయ స్థాయి ప్రణాళిక ఒకటి రూపొందించింది. చారిత్రకంగా అన్యాయానికి గురికాబడిన ఆదివాసీలకు ఇతర సంప్రదాయ అటవీ పుత్రులకు న్యాయం చేసే ఉద్దేశంతో రూపొందించిన ఇటీవలి అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 కింద అటవీ భూములలో పివిటిజిల ఆవాసం, జీవన నివాస హక్కులు గుర్తింపు చేయవలసి ఉన్నది. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు పివిటిజిల హక్కులు గుర్తించనే లేదు. కొండలపై నివసిస్తున్న పివిటిజిలను కొండ దిగువకు తీసుకు వచ్చి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో గతంలో రూపొందించిన పథకాలు కూడా విఫలం కావడంతో వారిని అక్కడే ఉంచింది. ప్రభుత్వపరంగా అవసరాలు తీర్చేందుకు వీలుగా 2008లో మరొక నూతన కేంద్రప్రభుత్వ పథకం రచించబడింది. అభివృద్ధిని హక్కుల చట్రంలో చూడవలసిన అవసరం ఉందని 2013లో జాతీయ సలహా మండలి సిఫార్సు చేసింది. అయినప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించిన కారణంగా పివిటిజిల మనుగడ ప్రశార్థకంగా మారుతున్నది. కాగితాలపై కొత్త పథకాలు వస్తున్నా బతుకులను మాత్రం పాలకులు మార్చలేకపోతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో చెంచు, తోటి, కోలాం, కొండరెడ్డి వంటి పివిటిజిలు ఉన్నారు. చెంచులను పివిటిజిగా గుర్తిస్తూ 1975-76 సం॥లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కోలాం, కొండరెడ్డిలను 1980లో, తోటిలను 1982-83లో గుర్తించడం జరిగింది. పివిటిజిలను ఆర్థిక, సామాజిక పరిస్థితిని బట్టే ఒక ప్రత్యేక తరగతిగా గుర్తించడం జరిగింది. అందువల్ల ఇతర గిరిజనులకు కల్పించిన రాజ్యాంగ హక్కుల అమలులో ఎటువంటి లోపం జరగదు. పివిటిజిలకు ప్రత్యేక గుర్తింపు క్రింద కేవలం ఆర్థికంగా చేయూత నిచ్చే కార్యక్రమాలలో ప్రాధాన్యత, పథక అమలులో సరళీకృత నియమాలు మాత్రమే ఉంటాయి. అందువల్ల పివిటిజిలు ఇతర గిరిజనుల మధ్య గల అభివృద్ధి అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి.

అడవులలో ఆహార సేకరణ, అడవుల మధ్య నివాసం (పెంట) ఏర్పర్చుకుంటూ చెంచులు దుర్భర జీవనం సాగిస్తున్నారు. అటవీ అధికారుల నియంత్రణతో పాటు పోడుభూముల సాగు, వెదురు సేకరణపై ఆంక్షల కారణంగా వెదురు చేతివృత్తులపై ఆధారపడి జీవించే కొలాంల ఆర్థిక పరిస్థితి రోజు రోజుకి దయనీయంగా మారుతున్నది. గోండుల వివాహ, సంప్రదాయ వేడుకలలో అలాగే ఇతర కార్యక్రమాలలో సంప్రదాయ వాయిద్యాలతో కచేరీ చేసి జీవనం సాగించే తోటిల ఆర్థిక పరిస్థితి, గోండుల ఆర్థిక పరిస్థితితోబాటే చిన్నాభిన్నమైంది. కూలి బతుకే శరణ్యమయ్యింది. గోదావరి తీరంలో భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో గల కొండరెడ్డి ఆవాసాలను పోలవరం ప్రాజెక్టు కోసం ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేశారు. అందువల్ల కొండరెడ్డి ఉనికి తెలంగాణలో కనుమరుగయింది. పోలవలం ప్రాజెక్టు నిర్మాణంతో విస్థాపనకు గురవుతున్న కొండరెడ్డిల జీవనం, మనుగడ ఆంధ్ర రాష్ట్రంలో విచ్ఛిన్నం కానుంది. ఆకాంక్షించిన విధంగా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఆంధ్ర అభివృద్ధి చెందిన వర్గాలకు పోలవరం ప్రాజెక్టు కూడా దక్కింది. ఇక కొండరెడ్డిల, ఇతర ఆదివాసీల ఉనికి, మనుగడ ఏమైతే ఏమున్నది? అనే స్థితికి నేడు రాజకీయాలు దిగజారాయి. జనాభా తక్కువ ఉన్న ఏ జాతుల బతుకులూ పాలకులకు పట్టడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాలే రాజ్యమేలుతూ బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని శాసిస్తున్నాయి.



ప్రభుత్వపరంగా అవసరాలు తీర్చేందుకు వీలుగా 2008లో మరొక నూతన కేంద్రప్రభుత్వ పథకం రచించబడింది. అభివృద్ధిని హక్కుల చట్రంలో చూడవలసిన అవసరం ఉందని 2013లో జాతీయ సలహా మండలి సిఫార్సు చేసింది. అయినప్పటికీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించిన కారణంగా పివిటిజిల మనుగడ ప్రశార్థకంగా మారుతున్నది. కాగితాలపై కొత్త పథకాలు వస్తున్నా బతుకులను మాత్రం పాలకులు మార్చలేకపోతున్నారు.

గోండుల వివాహ, సంప్రదాయ వేడుకలలో అలాగే ఇతర కార్యక్రమాలలో సంప్రదాయ వాయిద్యాలతో కచేరీ చేసి జీవనం సాగించే తోటిల ఆర్థిక పరిస్థితి, గోండుల ఆర్థిక పరిస్థితితోబాటే చిన్నాభిన్నమైంది. కూలి బతుకే శరణ్యమయ్యింది. గోదావరి తీరంలో భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో గల కొండరెడ్డి ఆవాసాలను పోలవరం ప్రాజెక్టు కోసం ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేశారు. అందువల్ల కొండరెడ్డి ఉనికి తెలంగాణలో కనుమరుగయింది.

మిగిలిన గిరిజన జనాభాతో పోలిస్తే పివిటిజిల వృద్ధి రేటు భయాందోళన కల్గిస్తున్నది. లంబాడాల వృద్ధిరేటు 71 మధ్య 81 పదేళ్ళలో 74.45కి చేరుకుంది. 1961లో 546గా ఉన్న తోటిల జనాభా 50 ఏండ్లు గడిచినా 4831గానే ఉండడాన్ని బట్టి వీరు అంతరించి పోతున్నారని అర్థం చేసుకోవచ్చు. 1961-71లో వీరి వృద్ధి రేటు 226.92 కాగా 1971-81లో వృద్ధి రేటు మైనస్ 20.67కి పడిపోయి, ఆతరువాత కూడా అదే ఒరవడి కొనసాగుతూ 1991-2001కి జనాభా వృద్ధి రేటు మరింతగా మైనస్ 43.24కు తగ్గి పడిపోయింది. ఇది ఉమ్మడి ఎపి పాలకులు, బంగారు తెలంగాణ పేరుతో గద్దె నెక్కిన ప్రస్తుత పాలకులు సిగ్గుతో తలదించు కోవాల్సిన అంశం. విదేశీ పెట్టుబడుల కోసం చేతులు జాపుతూ ప్రపంచ ఒకటవ తరగతి నగరంగా హైదరాబాద్‌ను తీర్చుదిద్దుతామని ప్రగల్భాలు పలికే పాలకులు పివిటిజి గ్రామాన్ని హైదరాబాద్‌గా మార్చగలగాలి. కోలామ్ జనాభా 1961లో 16731 కాగా 2011కి 44912 కు చేరుకొని, వృద్ధిరేటు మైనస్ 0.16కి పడతీపోయిందంటే ప్రభుత్వాల పని తీరును ప్రశ్నించకుండా ఎలా ఉండగలం? అత్యంత వెనుకబడిపోయిన చెంచుల వృద్ధిరేటు 1961-1971లో 37.30గా నమోదు కాబడినప్పటికీ 2011కు వచ్చేసరికి కేవలం 3.18గా ఉందంటే చెంచు జాతి అదృశ్యమైపోతున్నట్లు కాదా?

మిగిలిన గిరిజన జనాభాతో పోలిస్తే పివిటిజిల వృద్ధి రేటు భయాందోళన కల్గిస్తున్నది. లంబాడాల వృద్ధిరేటు 71 మధ్య 81 పదేళ్ళలో 74.45కి చేరుకుంది. **1961లో 546గా** ఉన్న తోటిల జనాభా **50** ఏండ్లు గడిచినా **4831**గానే ఉండడాన్ని బట్టి వీరు అంతరించి పోతున్నారని అర్థం చేసుకోవచ్చు.

పివిటిజిల జీవన స్థితికి గ్రామాల్లో గల పరిస్థితులే అద్దం పడుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, అమ్రాబాద్ మండలంలోని కొమ్మన్న పెంట ఒక చెంచు గ్రామం, సుమారు 32 చెంచు కుటుంబాలు అడవి మధ్యలో నివసిస్తున్నాయి. అక్షరాస్యత 5 శాతం కంటె తక్కువ. ప్రాథమిక పాఠశాల లేదు. టి.బి. వంటి రోగాలతో, దోమల బెడదతో చెంచులు బాధపడుతున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల లేమి కొట్టవచ్చినట్లు కనబడుతుంది. అంగన్‌వాడీ కేంద్రం లేదు. పిల్లలు పోషకాహారంగాని, సరైన తాగు నీటి సౌకర్యం గాని లేక బాధపడుతున్నారు. ఇప్పటికి అటవీ వనరులు, కూలి పనులపైనే ఎక్కువ కుటుంబాలు ఆధారపడిఉన్నాయి. 17 కుటుంబాలకు 48 ఎకరాలపై అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద పట్టాలు రావడం విశేషం. అదే మండలం, మరడు గ్రామ పంచాయతీ బాపపాడు గ్రామంలో 48 చెంచు కుటుంబాలు నివసిస్తున్నాయి. 2015లో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ జరిపిన సర్వేలో 6 గురు మహిళల కాన్పులు ఇంటి వద్దనే నిర్వహించినట్లు తేలింది. గడిచిన ఒక ఏడాదిలో ఒక శిశువు మరణించినట్లు అప్పటి నివేదిక తెలియజేస్తున్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుమారు 28 కి.మీ. దూరంలో ఉన్నది. ఇప్పటివరకూ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆ చెంచు గ్రామం నుంచి లేకపోవడం విశేషం. మార్చి నుంచి మే నెల వరకూ చెంచులు ఆహారపు వేటలో నిమగ్నమవుతారు. గ్రామంలో భూమి 170 ఎకరాల వరకు ఉన్నప్పటికి సాగు వసతి లేక ఉత్పాదకత లేకుండా పోయింది. ఇందిర జలప్రభ కింద బోరులు వేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నట్లు గిరిజనులు సర్వేలో చెప్పారు. ఒకే ఒక్క మంచినీటి బోర్‌వెల్ ఉంది. అది సరిగా పనిచేయదు. అదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలం బీర్సాయిపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల ధర్మాజీపేటలో 27 కొలామ్ కుటుంబాలు నివసిస్తున్నాయి. సుమారు 15 గిరిజన కుటుంబాలు ఆహారపు వేటతోనే జీవనం సాగిస్తున్నాయి. వెదురుతో బుట్టలు చేసుకొని, విప్పపువ్వు సేకరణ ఆధారంగా మరికొన్ని కుటుంబాలు జీవిస్తున్నాయి. అయితే వెదురు బుట్టలకు డిమాండ్ లేకపోవడంతో ఉపాధి అంతగా లభించడం లేదు. కొన్ని కుటుంబాలకు చదును భూములు ఉన్నప్పటికీ అవి జీవనానికి సరిపడేంతగా లేవు. ఈ ఊరులో



అదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలం బీర్సాయిపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల ధర్మాజీపేటలో 27 కొలామ్ కుటుంబాలు నివసిస్తున్నాయి. సుమారు 15 గిరిజన కుటుంబాలు ఆహారపు వేటతోనే జీవనం సాగిస్తున్నాయి. వెదురుతో బుట్టలు చేసుకొని, విప్పపువ్వు సేకరణ ఆధారంగా మరికొన్ని కుటుంబాలు జీవిస్తున్నాయి. అయితే వెదురు బుట్టలకు డిమాండ్ లేకపోవడంతో ఉపాధి అంతగా లభించడం లేదు. కొన్ని కుటుంబాలకు చదును భూములు ఉన్నప్పటికీ అవి జీవనానికి సరిపడేంతగా లేవు.

**నువ్వు నా నోట్లో వేలు పెట్టు, నేను నీ కంట్లో వేలు పెడతాను అన్నట్లు**

కూడా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన వ్యక్తులు ఎవరూ లేరు. అంగన్‌వాడి కేంద్రం లేదు. బడిమానిన పిల్లలు గ్రామంలో ఉన్నారు. ఊరులో మండల ప్రజా పరిషత్ పాఠశాల ఉంది. కానీ ఆశ్రమ పాఠశాలకు సుమారు 21 కి.మీ వెళ్ళాలి. గిరిజనులు సికిల్ సెల్ వంటి జన్యుపరమైన ప్రత్యేకవ్యాధితో బాధపడుతున్నారు. మలేరియా, టి.బి. కామెర్లు వంటి వ్యాధులు గిరిజనుల ప్రాణాలను కబళిస్తున్నాయి. గ్రామ ప్రజలు రేషన్ డిపో, తపాలా, పంచాయితీ కార్యాలయ అవసరాలకు సుమారు 10 కి.మీ. వెళ్లాల్సి ఉంటుంది. అదే మండలం, ఎండ పంచాయితీలో 64 కోలామ్ కుటుంబాలు నివసిస్తున్న మరొక గ్రామం ఎండరంగుడ. అన్ని కుటుంబాలు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులకు వెళుతున్నాయి. 25 కుటుంబాలకు భూమి ఉన్నా ఉపాధి అంతంత మాత్రమే. ఆవులు, మేకల పెంపకంతో కొన్ని కుటుంబాల పోషణ జరుగుతున్నది. ప్రాథమిక పాఠశాల రెండవ తరగతి వరకే ఉన్నది. ఆశ్రమ పాఠశాలకు వెళ్లాలంటే మండల కేంద్రం ఉట్నూర్‌కు 12 కి.మీ. వెళ్లాల్సిందే. గ్రామంలో బడి మానివేసిన పిల్లలు ఎక్కువగా కనిపిస్తారు. మలేరియా వంటి వ్యాధులు ఉన్నాయి. పోషకాహార లోపంతో పిల్లలు కనిపించారు. ప్రభుత్వ కార్యాలయాలు 2 నుంచి 12 కి.మీ. దూరంలో ఉన్నాయి.

ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్ మండలం సోన్ గ్రామంలో సుమారు 15 తోటి కుటుంబాలు ఉన్నాయి. కూలి పనులే బతుకు ఈడ్చడానికి మౌలిక ఆధారం. బీడీ ఆకులు చుట్టడం ద్వారా మహిళలకు పని దొరుకుతుంది. 2013 నుంచి 2015 వరకూ జాతీయ గ్రామీణ ఉపాధి పనులు గ్రామంలో అమలులో లేకపోవడం విశేషం. సంప్రదాయ వాయిద్యాలు వాయించడం మానేశారు. జీవనోపాధి కోసం గోండులు పిలిస్తే వాయిద్యాలు పట్టుకొని వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ చేపట్టిన అధ్యయన బృందంలో సభ్యునిగా వున్న ఈ వ్యాస కర్తతో వీరు అన్నారు. తోటి గ్రామం నుంచి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన వ్యక్తి ఎవరూ లేరు. గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం ఉన్నప్పటికి తోటిలకు ప్రత్యేకంగా లేదు. తోటిలకు భూములు లేవు. కూలిపనులు లేకపోతే బతకటం కష్టమే. అదే మండలంలో ముజిగి గ్రామంలో 23 తోటి కుటుంబాలు ఉన్నాయి. ఫ్లోరిన్ కలిసిన నీరే వారికి మంచి నీరు, మలేరియా కూడా ప్రబలంగా ఉంది. దాంతో తోటిలు తరుచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామంలో ఐదుగురు శిశువులు జన్మిస్తే అందులో 3 కాన్పులు ఇంటివద్దనే నిర్వహించడం గమనార్హం. అంటే నూరుశాతం ఆసుపత్రి కాన్పుల పథకం అమలుకు నోచుకోవడం లేదు. రెండు అంగన్‌వాడి కేంద్రాలలో తోటి పిల్లలు కేవలం ఇద్దరు ఉన్నారు. నలుగురు పిల్లలు ప్రాథమిక పాఠశాలకు వెళుతున్నారు. సుస్థిర ఆదాయ వనరులు, సాగు భూమి మరియు మౌలిక సదుపాయాల కొరత, పివిటిజిల ప్రత్యేక సమస్యలు. వీరి పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ లేని కారణంగా వీరు చాలీచాలని బతుకుతో దయనీయ జీవనం సాగించాల్సి వస్తుంది. వివిధ తెగల మధ్య అభివృద్ధి అంతరాలు, ఎటువంటి అసమానతలు లేకుండా చేయాల్సిన రాజ్యాంగ బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. పివిటిజి గ్రామాల్లో ప్రజలు మద్యానికి బానిసలై, అనేక అనారోగ్యాల కారణంగా మృత్యువాత పడిపోతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. పివిటిజిలు కనుమరుగు కాకుండా కాపాడు కోవలసిన ఆవశ్యకత ఇకనైనా గుర్తించి, ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాచరణను సత్వరం చేపడుతుందని ఆశిద్దాం.



**డా. పల్లా త్రినాథరావు**, అడ్వకేట్
సెల్ : 96182 96682
(మన తెలంగాణ పత్రిక సౌజన్యంతో)

**ఎండ పంచాయితీలో 64 కోలామ్ కుటుంబాలు నివసిస్తున్న మరొక గ్రామం ఎండరంగుడ. అన్ని కుటుంబాలు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులకు వెళుతున్నాయి. 25 కుటుంబాలకు భూమి ఉన్నా ఉపాధి అంతంత మాత్రమే. ఆవులు, మేకల పెంపకంతో కొన్ని కుటుంబాల పోషణ జరుగుతున్నది. ప్రాథమిక పాఠశాల రెండవ తరగతి వరకే ఉన్నది. ఆశ్రమ పాఠశాలకు వెళ్లాలంటే మండల కేంద్రం ఉట్నూర్‌కు 12 కి.మీ. వెళ్లాల్సిందే.**

**ముజిగి గ్రామంలో 23 తోటి కుటుంబాలు ఉన్నాయి. ఫ్లోరిన్ కలిసిన నీరే వారికి మంచి నీరు, మలేరియా కూడా ప్రబలంగా ఉంది. దాంతో తోటిలు తరుచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామంలో ఐదుగురు శిశువులు జన్మిస్తే అందులో 3 కాన్పులు ఇంటివద్దనే నిర్వహించడం గమనార్హం.**





## చిన్న జగ్గంపేట భూమి సమస్య

విశాఖపట్నం జిల్లా, నాతవరం మండలంకు చెందిన ఒక చిన్న కుగ్రామం చిన్న జగ్గంపేట. ఈ గ్రామంలో అనాదిగా 40 కొండ దొర గిరిజన కుటుంబాలు నివాసం వుంటున్నాయి. దురదృష్టవశాత్తు ఈ గ్రామం షెడ్యూల్ ప్రాంతంగా గుర్తింపబడలేరు. ఈ గ్రామానికి చెందిన కొండ దొర గిరిజనులకు మోఖాసగా 400 ఎకరాల వరకు భూమి వుండేది. చిన జగ్గంపేట గ్రామం 'నాతవరం' అనే గిరిజనేతరుల గ్రామానికి అతి దగ్గరగా వుండటం, నాతవరం గ్రామ రాజకీయ నాయకులే ఈ ప్రాంతంలో పెత్తనం చెలాయించేవారు కావడంతో 1948 జమిందారీ రద్దు చట్టానికి ముందే ఈ భూములు గిరిజనుల చేజారిపోయాయి. ఇలా పోయిన భూమిపోగా వారి స్వాధీనంలో మిగిలిన 22 ఎకరాల భూమిని కాపాడుకోవడానికి వీరు అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు.

గిరిజనులు భూమి సాగు చేస్తున్నప్పటికి సెటిల్‌మెంట్ భూమి రికార్డులలో ఈ భూమి ఇద్దరు బ్రాహ్మణ మహిళల పేరున నమోదయ్యింది. అందుకు కారణం ఇందులో ఒక మహిళ భర్త అనకాపల్లి అసిస్టెంట్ సెటిల్‌మెంట్ ఆఫీసరు కోర్టులో పని చేస్తూ వుండటమేనని తెలుస్తుంది. 11 మంది గిరిజన పెద్దలపై గిరిజనేతరులు 1964లో నర్సీపట్నం కోర్టులో కేసు వేసారు. 1967లో గిరిజనులకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఆర్థికంగా బలంలేని గిరిజన రైతులు పై కోర్టుకు వెళ్లలేకపోయారు. కాని భూమిని మాత్రం వదలలేదు. బ్రాహ్మణులకు – గిరిజనులకు మధ్య జరుగుతున్న వివాదాన్ని కనిపెట్టిన ఒక గిరిజనేతర రాజకీయ కుటుంబం, ఈ ఇద్దరు బ్రాహ్మణ మహిళలలో ఒకరి నుండి 3 రూ॥లు స్టాంపు పేపరుపై ఆమె భూమిని అమ్మడానికి అంగీకరిస్తున్నట్లుగా ఒక డాక్యుమెంటు సృష్టించారు. ఇది రిజిస్టరు కాని పత్రం. దాని ఆధారంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించారు. వీటిని ఆధారం చేసుకొని గిరిజనులను సాగు నుండి తొలగించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. మండల రెవెన్యూ కార్యాలయాలలోని భూమి రికార్డులను మార్చేశారు. ఈ గ్రామం షెడ్యూల్ (ఏజెన్సీ) గ్రామం కాకపోవడంతో గిరిజనుల మీద సివిల్ కోర్టులలో కేసులు వేసి, వారిని కోర్టుల చుట్టూ తిప్పడం గిరిజనేతరులకు సులువయ్యింది. నర్సీపట్నం కోర్టు నుండి గిరిజనులకు వ్యతిరేకంగా గిరిజనేతరులు తాత్కాలిక ఇంజక్షన్ ఆదేశాలను తెచ్చారు. మరోవైపు నర్సీపట్నం సబ్–కలెక్టరు ఆఫీసులో బైండోవరు కేసులు వేసి వేధించడం మొదలు పెట్టారు. ఇన్ని జరిగిన గిరిజనులు తమ సాగును వదలలేదు.

గిరిజనులు భూమి సాగు చేస్తున్నప్పటికి సెటిల్‌మెంట్ భూమి రికార్డులలో ఈ భూమి ఇద్దరు బ్రాహ్మణ మహిళల పేరున నమోదయ్యింది. అందుకు కారణం ఇందులో ఒక మహిళ భర్త అనకాపల్లి అసిస్టెంట్ సెటిల్‌మెంట్ ఆఫీసరు కోర్టులో పని చేస్తూ వుండటమేనని తెలుస్తుంది. 11 మంది గిరిజన పెద్దలపై గిరిజనేతరులు 1964లో నర్సీపట్నం కోర్టులో కేసు వేసారు. 1967లో గిరిజనులకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఆర్థికంగా బలంలేని గిరిజన రైతులు పై కోర్టుకు వెళ్లలేకపోయారు.



కుమ్మరి కుశలయ్య, పత్తి పాపయ్య, ఆముదాల అప్పయ్య ముగ్గురూ ఒకటిగా ఉన్నారు? (ప్రమిద, ప్రత్తి, ఆముదం)

2016 గిరిజనులు పది ఎకరాలలో నువ్వుల పంట వేసి, తదుపరి వరి పంట వేసారు. అక్టోబరు 8వ తేదిన తాశీల్ధారకు ధరఖాస్తు పెట్టి తమ సాగు అనుభవాన్ని నమోదు చేయాలని కోరారు.



2017 జనవరి 6వ తేదిన నాతవరం మండలం తాశీల్దారు, పోలీసులను వెంటబెట్టుకొని వచ్చి 10 ఎకరాలలోని వరి చేను కోయించడం మొదలు పెట్టారు. అప్పటికి చేను ఇంకా పూర్తిగా పండలేదు. చిన జగ్గంపేట గిరిజనులు అభ్యంతరం చెప్పారు. 70 మందికి పైగా గిరిజన మహిళలను నిర్బంధించి అక్కడికి 50 కి.మీ. దూరంలో వున్న కె.డి. పేట (గొలుగొండ మండలం) పోలీసు స్టేషన్‌కి తరలించారు. ఇందులో స్త్రీలు, బాలింతలు, వృద్ధులు వున్నారు. ఇది ఇలా వుండగా, రాష్ట్ర హైకోర్టు గిరిజనుల అభ్యర్ధనకు స్పందించి మధ్యాహ్నం 4 గంటలకు, 'స్టేటస్ కో'' (యధాతధ పరిస్థితి) ఆదేశాలు ఇచ్చింది. ఇదే విషయాన్ని హైకోర్టు న్యాయవాదులు తాశీల్దారుకు ఫోన్ ద్వారా తెలియపర్చారు. ఆలోగా తెల్లవారి రెండు గంటలవరకు వరి చేను కోతను కొనసాగించారు. కోసిన వరి పంటను మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించి అక్కడ పడేసారు.

2016 డిసెంబరు 21న నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు కె. సూర్యారావు క్రిమినల్ ప్రొసీకోరు కోడ్ (CRPC) 146 ప్రకారం పంటను స్వాధీనం చేసుకోమని నాతవరం తాశీల్ధారుకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలలో సాగు అనుభవంలో ఎవరు వున్నారో తాము నిర్ధారించలేకుండా వున్నామని పేర్కొన్నారు. కానీ ఆయన ఎవరు సాగులో వున్నారో తెలుసుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. తాశీల్దారు నుండి ఎలాంటి నివేదన కోరలేదు. (ఆర్.డి.ఒ.) (RDO) ఆదేశాలను సాగులో వున్న గిరిజనులకు అందజేయలేదు. గిరిజనేతరులకు సహాయపడేందుకు గిరిజనులకు పంట దక్కకుండా చేసేందుకే ఇలాంటి ఆదేశాలు ఇచ్చారని స్పష్టం అవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాసు పుస్తకాల చట్టాన్ని అనుసరించి అన్-రిజిస్టరు డాక్యుమెంట్ల ఆధారంగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వకూడదు. గిరిజనేతర రాజకీయ కుటుంబానికి ఇచ్చిన పాసు పుస్తకాలు రద్దు చేయాలని చిన జగ్గంపేట గిరిజనులు సాక్ష్యాధారాలతో ఆర్.డి.ఒ వద్ద కేసు వేయగా వారి పిటీషను వి. సూర్యారావు కొట్టివేసారు.

ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాసు పుస్తకాల చట్టాన్ని అనుసరించి అన్-రిజిస్టరు డాక్యుమెంట్ల ఆధారంగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వకూడదు. గిరిజనేతర రాజకీయ కుటుంబానికి ఇచ్చిన పాసు పుస్తకాలు రద్దు చేయాలని చిన జగ్గంపేట గిరిజనులు సాక్ష్యాధారాలతో ఆర్.డి.ఒ. (RDO) వద్ద కేసు వేయగా వారి పిటీషను వి. సూర్యారావు కొట్టివేసారు. దానిపై గిరిజనుల తరపున పనిచేసే ప్రముఖ న్యాయవాది పల్లా త్రినాధరావు గారి సహకారంతో చిన జగ్గంపేట గిరిజనులు జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద అప్పీలు దాఖలు చేసారు. అది ప్రస్తుతం విచారణలో వుంది.

**నిరసన దీక్ష :** రెవెన్యూ యంత్రాంగం గిరిజనేతర ధనికులతో చేతులు కలిపి తమకు చేసిన అన్యాయంపై చిన జగ్గంపేట గిరిజనులు మండల కేంద్రంలో నిరసన దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. నాతవరం దళిత, ఆదివాసీ, వెనుకబడిన కులాల్లో పేదలు, రోలుగుంట మండలం ఆదివాసీలు, అనకాపల్లి మండలం, కశింకోట మండల పరిధిలోని దళిత, బహుజన సంఘాల ప్రతినిధులు 480 కేజీల బియ్యాన్ని సేకరించి చిన జగ్గంపేట గిరిజనులకు అందచేసారు. తేది. 21-01-2017 శనివారం జిల్లా కలెక్టరు ఆదివాసీలను తన కార్యాలయానికి ఆహ్వానించారు. తాశీల్దారు, నర్సీపట్నం ఆర్.డి.ఒ.ను కూడా పిలిపించి విచారించారు. జనవరి 6వ తేదిన తాము కోసిన పంటను చిన జగ్గంపేట గిరిజనులే పండించారని తాశీల్దారు కలెక్టరుకు తెలియజేసారు. తాను పదిరోజులలో విచారణ జరిపి న్యాయం చేస్తానని కలెక్టరు హామి ఇవ్వడంతో చిన జగ్గంపేట గిరిజనులు దీక్షను విరమించారు. తమకు న్యాయం జరుగుతుందని ఆదివాసీలు ఆశతో ఎదురుచూస్తున్నారు.





**పి.ఎస్. అజయ్ కుమార్**, సెల్ : 9989830711





## పర్యావరణ పరివర్తనపై బడి పిల్లలకు అవగాహన తరగతులు

**బావితరం పౌరులుగా బడి ఈడు పిల్లల్లో కూడా సమస్య పట్ల అవగాహనను పెంచాలనే సంకల్పంతో ఈ సంవత్సరం (2016-17) తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలను కొన్నిటిని ఎంపిక చేసి, క్లైమేట్ చేంజ్‌పై అవగాహన తరగతులను నిర్వహించింది.**



పర్యావరణ పరివర్తన సమస్య (శీతోష్ణస్థితుల్లో మార్పులు) నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాణి కోటి సమస్తానికి ఒక పెను ముప్పుగా పరిణమించిన సంగతి మనందరకు తెలిసిందే. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహనను పెంచి, పరిష్కారం కోసం లయ సంస్థ తనవంతుగా గత మూడు దశాబ్ధాలుగా కృషి చేస్తుంది. దీనిలో భాగంగా బావితరం పౌరులుగా బడి ఈడు పిల్లల్లో కూడా సమస్య పట్ల అవగాహనను పెంచాలనే సంకల్పంతో ఈ సంవత్సరం (2016-17) తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (G.T.W.A.H.S.) లను కొన్నిటిని ఎంపిక చేసి, క్లైమేట్ చేంజ్‌పై అవగాహన తరగతులను నిర్వహించింది.

ఇందుకోసం ముందుగా ఆయా ప్రాంతాల పరిధిలోని ప్రాజెక్టు అధికారుల (P.O.) ను కలసి సంస్థ ఉద్దేశ్యాన్ని వివరించి, పాఠశాలల్లో తరగతులను ఏర్పాటు చేయడానికి అనుమతిని పొందింది. తరువాత క్షేత్ర స్థాయి అధికారులను సంప్రదించి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సహకారంతో తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు, విశాఖజిల్లా (పాడేరు ప్రాంతం)లో ఒకటి, విజయనగరం మరియు శ్రీకాకుళం ప్రాంతంలో మూడు పాఠశాలలను ఎంపిక చేసి ప్రధానంగా 8 మరియు 9 తరగతుల బాలబాలికలకు ఒక్కొక్క పాఠశాలలో కనీసం రెండురోజులకు తగ్గకుండా అవగాహనా తరగతులను నిర్వహించింది. సంస్థలోని యువత మరియు మహిళా సాధికారత శిక్షణా విభాగం, తూర్పు గోదావరి జిల్లా ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు ఇ. గౌరీశంకర్ మరియు ఎ. పద్మావతి, విశాఖ జిల్లా పాడేరు ప్రాంత కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాసు, అలాగే యూనిట్ కో-ఆర్డినేటర్ టి. కాంతారావు (విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు) తరగతులను నిర్వహించారు. ఆయా పాఠశాలల్లోని కొందరు ఉపాధ్యాయులు కూడా వీటిలో పాల్గొన్నారు. లయ నిర్వాహకులు డామినిక్ మరియు డా॥ నఫీజా మరియు ప్రాజెక్టు లయ (అడ్డతీగల) నిర్వాహకులు జి. బుల్లియ్యగార్లు కూడా కొన్ని స్కూల్స్ సందర్శించి తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని పనసలపాలెం పాఠశాలను లయ బోర్డు మెంబర్లు సహితం సందర్శించి, వాతావరణ సమస్యలపై విద్యార్థులు ఈ తరగతులలో గ్రహించిన అంశాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

**పట్టుకొన్నవాడు మట్టగిడస అంటే, పైనున్నవాడు పిత్తపరిగ అన్నాడట**

**ఎంపిక చేసిన పాఠశాలల వివరాలు :**

| జిల్లా | గ్రామం పేరు | పాఠశాల పేరు | సమయం | తరగతులు | హాజరు |
|---|---|---|---|---|---|
| తూర్పు గోదావరి | డి. భీమవరం | G.T.W.A.B.H.S. | 20-25/2/2017 | 9వ తరగతి | 32 (బాలురు) |
| | అడ్డతీగల | G.T.W.A.G.H.S. | 10/9/2016 నుండి 7/3/2017 మధ్య | 9వ తరగతి | 73 (బాలికలు) |
| | దాలిపాడు | G.T.W.A.G.H.S. | 09/9/2016 నుండి 28/2/207 మధ్య | 7వ తరగతి | 34 (బాలికలు) |
| | పనసలపాలెం | G.T.W.A.B.H.S. | 09/9/2016 నుండి 27/2/207 మధ్య | 9వ తరగతి | 55 (బాలురు) |
| విశాఖజిల్లా | అల్లంపుట్టు | G.T.W.A.B.H.S. | 4 & 5-03-2017 | 8th & 9th | 80 (బాలురు) |
| శ్రీకాకుళం | సీతంపేట | G.T.W.A.G.H.S. | 6 &7-02-2017 | 8th & 9th | 200 (బాలికలు) |
| | మల్లి | G.T.W.A.B.H.S. | 8 &9-02-2017 | 8th & 9th | 200 (బాలురు) |
| విజయనగరం | నీలకంఠాపురం | G.T.W.A.B.H.S. | 10&11-02-2017 | 7th & 8th | 66 (బాలురు) |

**పాఠ్యాంశాలు :**

వాతావరణం మరియు శీతోష్ణస్థితి భావనలు, ఋతువులు, వివిధ ఆవరణాలు, జల చక్రం, సౌర కుటుంబం, భూమి, భూమి చుట్టూ ఆవరించి వుండే గాలి (వివిధ రకాల వాయువులు), నీరు, తేమ, వేడి, వాటిలో వచ్చే హెచ్చుతగ్గులు, సహజ వనరులు, ప్రకృతి ప్రాణుల మధ్య పరస్పర సంబంధం, ఆహారపు గొలుసు, శీతోష్ణస్థితులలో మార్పులు, ప్రకృతి సిద్ధమైన మార్పులు, మానవ జోక్యం వల్ల వచ్చే మార్పులు అభివృద్ధిలో భాగంగా అటవీ నిర్మూలన, పారిశ్రామికీకరణ, వివిధ రకాల వ్యర్థాలు, కాలుష్యాలు, హరిత భవన వాయువులు (గ్రీన్ హౌస్ గ్యాసెస్) విడుదల పెరుగుదల ప్రభావం, భూతాపం (గ్లోబల్ వార్మింగ్), వాతావరణ పరివర్తన (క్లైమేట్ చేంజ్) ఫలితాలు, ప్రస్తుతం, భవిష్యత్తు సమస్యలు, ఆదివాసీల దుస్థితి, పరిష్కార ప్రయత్నాలు మరియు ప్రత్యామ్నాయాల అభివృద్ధి, సహజ వనరుల సంరక్షణ, ప్రజల్లో అవగాహన కొరకు కృషి విద్యార్థులు చేయదగిన పనులు వంటి అనేక అంశాలు బోధించడమైంది.

**వాతావరణం అంటే మన చుట్టూ వుండే తేమ, గాలి పీడనం, ఉష్ణోగ్రత మొ.న వాటిలో రోజువారీ మార్పులు. ఇంకా చెప్పాలంటే ఒక నిర్ణీత కాలవ్యవధి లోపల సగటు ఉష్ణోగ్రత, వర్షపాతం మరియు గాలిలో తేమ మూడింటి కలయికను వాతావరణం అనవచ్చు.**

**విద్యార్థులకు వివరించిన ముఖ్యాంశాలు :**

- వాతావరణం అంటే మన చుట్టూ వుండే తేమ, గాలి పీడనం, ఉష్ణోగ్రత మొ.న వాటిలో రోజువారీ మార్పులు. ఇంకా చెప్పాలంటే ఒక నిర్ణీత కాలవ్యవధి లోపల సగటు ఉష్ణోగ్రత, వర్షపాతం మరియు గాలిలో తేమ మూడింటి కలయికను వాతావరణం అనవచ్చు. ఇది గంట గంటకీ, రోజు రోజుకీ, ఋతువు ఋతువుకీ మారిపోవచ్చు. ఈ మార్పులను కొంత వరకు మనం ముందుగానే అంచనా వేయవచ్చు. ఇవి మన జీవన విధానంపై ప్రభావం చూపుతాయి.



- శీతోష్ణస్థితి అంటే కూడా మన చుట్టూ వాతావరణంలో వచ్చే మార్పులే అనిపిస్తుంది కానీ తేడా వుంది. ఒక ప్రాంతంలో ఒక సుదీర్ఘ కాలం (కొన్ని సంవత్సరాల) పాటు నెలకొనివున్న మొత్తం వాతావరణ పరిస్థితే శీతోష్ణస్థితి అనవచ్చు. ఆ ప్రాంతం ఒక పట్టణం కావచ్చు లేక ఒక ఖండం కావచ్చు. వర్షాకాలం, చలికాలం, ఎండాకాలం వంటి సాధారణ వాతావరణ పరిస్థితులు, తుఫానులు వంటివన్నీ ఇందులో భాగమే.



- సాధారణంగా ఒక ప్రాంతం ఎలా ఉంటుందనేది అక్కడి శీతోష్ణస్థితి తెలియజేస్తుంది. ఉదాహరణకి రాజస్తాన్ వేడిగా వుంటే, షిమ్లా చల్లగా ఉంటుంది. ఒక ప్రాంత సగటు వాతావరణ పరిస్థితులలో పెద్దగా మార్పులు లేకపోతే, ఆ ప్రాంత శీతోష్ణస్థితి నిలకడగా వున్నట్టు లెక్క.

- ఒక నిర్ణీత కాల వ్యవధిలో చూసినప్పుడు, సగటు వాతావరణ పరిస్థితుల్లో కనిపించే ఒక గణనీయమైన బేధమే వాతావరణ పరివర్తన (క్లైమేట్ చేంజ్) అంటే సూర్యరశ్మి సాంద్రత, వేడిమి, గాలిలో తేమ, వర్షపాతం, ముఖ్యంగా వాటి తీరుతెన్నుల్లో వచ్చే మార్పు మరియు ఒక అనిశ్చిత పరిస్థితి అన్నమాట.

- ఈ అనిశ్చిత పరిస్థితికి 'హరిత భవన వాయువులు' (గ్రీన్ హౌస్ గ్యాసెస్) పెరుగుదల ముఖ్య కారణం. భూమి మీద వాతావరణంలో కనిపించే కొన్ని సూక్ష్మమైన రసాయినిక పదార్థాలు లేక వాయువులే హరిత భవన వాయువులు. కార్బన్ డై ఆక్సైడ్, నీటిఆవిరి, నైట్రస్ ఆక్సైడ్, మీథేన్, క్లోరో ఫ్లోరో కార్బన్స్ మొదలైనవి. ఇవి భూమిపై ఒక దుప్పటిలా కప్పివుండి, ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి.

- గ్రీన్ హౌస్ గ్యాస్‌కి ప్రకృతి సిద్ధంగానే కాకుండా కృత్రిమంగా కూడా ఈమధ్య కాలంలో ముఖ్యంగా మానవ కార్యకలాపాల వల్ల పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి. ముఖ్యంగా కార్బన్ డై ఆక్సైడ్ వాతావరణంలో ఒక అట్టలాగా పేరుకొనిపోవడం వల్ల అది భూమి మీద వేడి గాలులను వాతావరణంలో పైకి పోనివ్వకునిడా తిరిగి భూమి మీదికి నెట్టివేస్తుంది. అందువల్ల భూ తాపం (గ్లోబల్ వార్మింగ్) పెరిగిపోతుంది. ఫలితంగా సాధారణ శీతోష్ణస్థితిలో ఒక అనిశ్చిత పరిస్థితి, అసమానత ఏర్పడుతుంది.

- శిలాజ ఇందనాలను మండించడం, సిమెంటు తయారీ, భూమి వినియోగంలో మార్పులు మొదలైన వాటి వల్ల కార్బన్ డై ఆక్సైడ్, బొగ్గు గనుల త్రవ్వకం, నేచురల్ గ్యాస్ సరఫరా వరి పంట, జీవపదార్థాలు మండించడం మొదలైన మార్గాల ద్వారా మీథేన్ (వంట గ్యాస్), ఎక్కువ భాగం సహజంగానూ, వ్యవసాయం, పరిశ్రమలలో నత్రికామ్లం తయారీ మొదలైన మార్గాల ద్వారా కృత్రిమంగానూ నైట్రస్ ఆక్సైడ్ విడుదలవుతాయి. క్లోరో ఫ్లోరో కార్బన్లు (సి.ఎఫ్.సి.లు) పారిశ్రామికీకరణ ద్వారానే తప్పితే సహజంగా ఉత్పత్తి కావు. గ్రీన్ హౌస్ ఎఫెక్టులోనూ, ట్రోపో ఆవరణలోని ఓజోన్ పొర దెబ్బతినడంలోనూ వీటిదే ముఖ్య పాత్ర.

- మొత్తం మీద అటవీ నిర్మూలన, గనుల త్రవ్వకం, విద్యుదుత్పత్తి, పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, వ్యవసాయం & పశు గణాభివృద్ధి, ప్లాస్టిక్ వస్తువులు, గృహోపకరణలు, ఆధునిక వస్తువులు, ఎ.సి. ల వాడకం, నగరీకరణ, ఆసుపత్రి వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడం మొదలైన కార్యకలాపాలే సమస్యకు మూలం.

- పర్యావరణ పరివర్తన కారణంగా ఎన్నో అనర్థాలు సంభవిస్తున్నాయి. తీవ్రమైన కరువు, ఆహార కొరత, త్రాగు నీటి కొరత, అకాల వర్షాలు, వరదలు, తుఫానులు, పెరిగి పోతున్న ఆదివాసీల వలసలు పెరగడం, ఆహారపు గొలుసు దెబ్బతినడం, అణుధార్మిక శక్తి విడుదల, మనుషులతో సహా అన్ని జీవులకు



ఒక నిర్ణీత కాల వ్యవధిలో చూసినప్పుడు, సగటు వాతావరణ పరిస్థితుల్లో కనిపించే ఒక గణనీయమైన బేధమే వాతావరణ పరివర్తన (క్లైమేట్ చేంజ్) అంటే సూర్యరశ్మి సాంద్రత, వేడిమి, గాలిలో తేమ, వర్షపాతం, ముఖ్యంగా వాటి తీరుతెన్నుల్లో వచ్చే మార్పు మరియు ఒక అనిశ్చిత పరిస్థితి అన్నమాట.



మొత్తం మీద అటవీ నిర్మూలన, గనుల త్రవ్వకం, విద్యుదుత్పత్తి, పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, వ్యవసాయం & పశు గణాభివృద్ధి, ప్లాస్టిక్ వస్తువులు, గృహోపకరణలు, ఆధునిక వస్తువులు, ఎ.సి. ల వాడకం, నగరీకరణ, ఆసుపత్రి వ్యర్థాలు, చెత్త పేరుకుపోవడం మొదలైన కార్యకలాపాలే సమస్యకు మూలం.

**కొత్త కుండలో కొంగు, చిలుక్కు, చిటుక్కు? (పేలాలు)**

క్రొత్త క్రొత్త వ్యాధుల వ్యాప్తి, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం, తీర కాలుష్యం, సముద్ర మట్టం మరియు మురికివాడల పెరుగుదల మొదలైనవి.

- **ప్రత్యామ్నాయాలు :** సోలార్ విద్యుత్తు, పవన శక్తి, తరంగ శక్తి, బయో-మాస్ ఎనర్జీ, మైక్రో-హైడల్, బయో డిజిల్, సి.ఎఫ్.ఎల్. బల్బులు, ర్యామ్ పంపులు, పొగరాని పొయ్యిలు, బయో శాండ్ వాటర్ ఫిల్టర్స్, మానవ శ్రమ ఆధారిత యంత్రాలు, సేంద్రీయ ఎరువులు, శ్రీ వరి, 5% నమూనా వంటి సుస్థిర వ్యవసాయ పద్ధతులు మొదలైనవి.

**ప్రత్యామ్నాయాలు : సోలార్ విద్యుత్తు, పవన శక్తి, తరంగ శక్తి, బయో-మాస్ ఎనర్జీ, మైక్రో-హైడల్, బయో డిజిల్, సి.ఎఫ్.ఎల్. బల్బులు, ర్యామ్ పంపులు, పొగరాని పొయ్యిలు, బయో శాండ్ వాటర్ ఫిల్టర్స్, మానవ శ్రమ ఆధారిత యంత్రాలు, సేంద్రీయ ఎరువులు, శ్రీ వరి, 5% నమూనా వంటి సుస్థిర వ్యవసాయ పద్ధతులు మొదలైనవి.**

**తరగతుల నిర్వహణా పద్ధతులు :**

ప్రస్తుత తరగతుల నిర్వహణ ఆవశ్యకత, సమస్య తీవ్రత, కారణాలు, దీని ప్రభావాలు మరియు ఫలితాలు, పరిష్కారంలో వీరి పాత్ర మొదలైన అంశాలు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా నోటి మాటల ద్వారానే కాకుండా ఆటల, పాటలు, కథలు, దృశ్య రూపంలో బొమ్మలు, చిత్రాలు మరియు ఎల్.సి.డి. ప్రొజెక్టర్ సహాయంతో డాక్యుమెంటరీలు చూపించడం, పిల్లల మధ్య చర్చలు నిర్వహించడం వంటి వివిధ శిక్షణా పద్ధతుల ద్వారా ముఖ్యాంశాలన్నింటినీ విద్యార్థులకు వివరించడమైంది. అలాగే తరగతులకు ముందు, తరువాత ప్రస్తుత అంశంపై వారిచే కొన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయించడం ద్వారా వారి అవగాహనా స్థాయిలో వచ్చిన మార్పును మూల్యాంకన చేయడమైంది. దానిద్వారా చాలా అంశాలను వారు బాగానే అవగాహన చేసుకొన్నట్లు తెలిసింది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విద్యార్థులు నినిదాలు, బొమ్మలు రూపొందించారు.



**విద్యార్థుల ప్రతిజ్ఞ:**

తరగతుల నిర్వహణ అనంతరం మూల్యాంకనలో భాగంగా విద్యార్థులతో జరిపిన పరస్పర చర్చలు, ప్రశ్నలకు వ్రాసిన సమాధానాల ప్రకారం చాలా మందికి సమస్యపై మంచి అవగాహన ఏర్పడినట్లుగా అర్థం అయ్యింది. ఈ సందర్భంగా దాదాపు అన్ని పాఠశాలల్లోనూ ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నించడంతోపాటు ఇక నుంచీ వ్యక్తిగత స్థాయిలో కొన్ని రకాల జాగ్రత్తలను కచ్చితంగా పాటిస్తామని మాట ఇచ్చారు. అవి

ఈ సందర్భంగా దాదాపు అన్ని పాఠశాలల్లోనూ ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నించడంతోపాటు ఇక నుంచీ వ్యక్తిగత స్థాయిలో కొన్ని రకాల జాగ్రత్తలను కచ్చితంగా పాటిస్తామని మాట ఇచ్చారు.

1. నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవడం, వృధాను అరికట్టడం
2. అడవుల పునరుద్ధరణకు మొక్కలను నాటడం మరియు సంరక్షించడం
3. సాధ్యమైనంత మేరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం మరియు వాటిని తగులబెట్టకపోవడం
4. వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఆకులను, కాగితాలను తగులబెట్టకుండా వుండడం.
5. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం.
6. పర్యావరణ పరివర్తనపై తోటివారిలో కూడా అవగాహన కల్పించడం.



**ఇ. గౌరీశంకర్,**
పరిచయ్ విభాగం, లయ




# ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న 'క్యాంప' బిల్లు

ఆదివాసీలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా వచ్చిన అటవీ హక్కుల చట్టం, 2006 క్రింద ఆదివాసీలు కల్పించబడిన సౌకర్యాలకు పూర్తి భిన్నంగా ఉన్న ఈ బిల్లును, ఇందులోని చాలా నిబంధనలను ఇటు పౌర సమాజం అటు చాలామంది గౌరవ శాసన సభ్యులు సహితం నిరసిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత రాజ్యసభ సమావేశాల్లో అటవీ నిర్వహణ మరియు ప్రణాళికా యంత్రాంగం (Afforestation Management and Planning Authority - CAMPA) బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపచేసుకోవాలని భావిస్తుంది. ఈ బిల్లును లోక్‌సభలో ఇప్పటికే ప్రవేశపెట్టడం, మే 2015లోనే ఆమోదించడం జరిగింది. జైరాం రమేష్ ఈ బిల్లు ప్రస్తుత రూపంలో కొంత మార్పు చేసి, గ్రామ సభ పాత్రను గుర్తించి, గౌరవించే విధంగా సవరణ తెచ్చే ఉద్దేశ్యంతో ఒక ప్రైవేట్ బిల్లును ప్రవేశ పెట్టారు. కానీ కాంగ్రెస్ పార్టీ మరియు అధికార ఎన్.డి.ఎ. పక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరని కారణంగా ఈ ప్రతిపక్ష నాయకుని ఆశలు ఆవిరైపోయాయి.

ఆదివాసీలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా వచ్చిన అటవీ హక్కుల చట్టం, 2006 క్రింద ఆదివాసీలు కల్పించబడిన సౌకర్యాలకు పూర్తి భిన్నంగా ఉన్న ఈ బిల్లును, ఇందులోని చాలా నిబంధనలను ఇటు పౌర సమాజం అటు చాలామంది గౌరవ శాసన సభ్యులు సహితం నిరసిస్తున్నారు. ఈ కారణంగానే ఎన్నో ప్రభుత్వేతర (స్వచ్ఛంద) సంస్థలు మరియు ఎందరో ఆదివాసీ ప్రజలు రాజ్యసభ అధ్యక్షుని ఈ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకుండా అడ్డుకోమని కోరుతూ అభ్యర్థనలను పంపారు. అలాగే దీనిపై ఒక విస్తృత చర్చ జరగాలని మరియు దేశంలోని అన్ని రకముల అడవుల నిర్వహణకు సంబంధించి చట్టబద్ధమైన ఒక నిర్మాణాన్ని కల్పించిన అటవీ హక్కుల గుర్తింపు చట్ట నిబంధనలకు అనుగుణంగా బిల్లులో సవరణలు చేయాలని సామాజిక కార్యకర్తలు డిమాండు చేస్తున్నారు.



2009 సం॥లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ స్థాయిలో ఏర్పాటైన తాత్కాలిక కమిటీ వద్ద ఒక భారీ మొత్తంలో పేరుకొనిపోయిన నిధుల (42,000 కోట్ల రూపాయల) విడుదలే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. 2002లో ఎంతో ప్రచారం పొందిన గోదావరి అటవీ వివాద పరిష్కార సందర్భంగా దీని అవసరాన్ని గుర్తించిన సుప్రీంకోర్టు క్యాంప నిధి సృష్టికి ఒక మార్గం వేసింది ఇంకా చెప్పాలంటే ఈ క్యాంప బిల్లు ఆలోచన, కాంచన్ చోప్రా కమిటీ నివేదిక వెలువరించిన కొన్ని వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు, ఎవరైనా అటవీ భూములను అటవేతర ప్రయోజనాలకు బదిలీ చేసేటప్పుడు అటవీ సంరక్షణ చట్టం 1980

**పిత్త సత్తువ లేదు, పాసనాలకు మందు**

క్రింద వారిపై కొంత నష్ట పరిహారాన్ని నిర్ణయించడం ద్వారా కార్య రూపం దాల్చింది. బదిలీకాబడే అటవీ భూముల ప్రస్తుత నికర విలువ మరియు దీనికి బదులుగా పెంచబడే అటవీ పరిమాణాలపై ఆధారపడి నష్ట పరిహారం నిర్ణయించబడుతుంది.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) అమలుపై ప్రస్తుత క్యాంప బిల్లు మౌనం వహిస్తుంది. నిజానికి అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) దేశంలో మొత్తం 1,77,000 గ్రామాల్లో దాదాపు 40 మిలియన్ల హెక్టార్లకు పైగా భూములపై ఆదివాసీలు మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల హక్కులను గుర్తించడమే కాకుండా, ఇది వారికి ఒక పెద్ద అండగా నిలుస్తుంది. అయితే ప్రస్తుత 'క్యాంప బిల్లు' అటవీ నష్ట పరిహార సంచిత నిధిని (ఎక్యూములేటెడ్ కాంపెన్సేటరీ ఫారెస్ట్ ఫండ్) ఉపయోగించుకొనేందుకు అటవీ శాఖకు ఎన్నో తిరుగులేని మరియు ఏకపక్ష అధికారాలను కట్టబెడుతుంది. కాబట్టి ఇప్పుడు ఈ బిల్లును అడ్డుపెట్టుకొని అటవీ అధికార యంత్రాంగం ఆదివాసీలు మరియు ఇతర అటవీ నివాసుల భూమి హక్కులను పూర్తిగా హరించి, మొత్తం అటవీ భూములను తన స్వాధీనం చేసుకోవాలని చూస్తుంది. ఎలాగంటే ఈ బిల్లు ద్వారా ఈ అటవీ అధికార గణం (బ్యూరోక్రసీ) నష్ట పరిహార అటవీ పెంపక నిధులతో నేరుగా అటవీ నిర్వహణను చేపట్టేందుకు క్యాంప అధికార యంత్రాంగానికి కల్పించబడిన అధికారాలను ఉపయోగించుకొని, ఎఫ్.ఆర్.ఎ. క్రింద అటవీ నిర్వహణకు ఏర్పాటు చేయబడిన న్యాయ చట్రాన్ని మొత్తాన్ని తుంగలో త్రొక్కాలని చూస్తుంది. నిజానికి ఈ రకమైన నిర్ణయం అటవీ హక్కుల చట్టం సెక్షన్ 6(1) క్రింద వ్యక్తిగత మరియు కమ్యూనిటీ ఫారెస్ట్ రైట్స్ ప్రవృత్తిని మరియు విస్తీర్ణాన్ని నిర్ణయించే ప్రక్రియలో గ్రామ సభకు కల్పించబడిన అధికారాలను, చట్టబద్ధతను పూర్తిగా అతిక్రమించడమే కాకుండా, అటవీ భూములను అటవేతర ప్రయోజనాలకు మళ్లించేందుకు కూడా ఇదొక రాచబాట అవుతుంది.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) అమలుపై ప్రస్తుత క్యాంప బిల్లు మౌనం వహిస్తుంది. నిజానికి అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) దేశంలో మొత్తం 1,77,000 గ్రామాల్లో దాదాపు 40 మిలియన్ల హెక్టార్లకు పైగా భూములపై ఆదివాసీలు మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల హక్కులను గుర్తించడమే కాకుండా, ఇది వారికి ఒక పెద్ద అండగా నిలుస్తుంది.

చట్టం ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ , అటవీ మరియు జీవ వైవిధ్యాల పరిరక్షణల ప్రత్యేకించి ఒక కమిటీని ఏర్పాటు చేసే అధికారం కూడా గ్రామసభకే వుంది. అలాగే, అటవీ సంరక్షణ, నిర్వహణల కొరకు ఉద్దేశించబడిన ప్రణాళికలను ఆమోదించడానికి లేక వీటిని అటవీ శాఖ కార్యాచరణ ప్రణాళికల (యాక్షన్–ప్లాన్స్)తో సమన్వయ పరచడానికి సహితం గ్రామ సభే అసలైన అధికార యంత్రాంగం.

చట్టం ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ , అటవీ మరియు జీవ వైవిధ్యాల పరిరక్షణల ప్రత్యేకించి ఒక కమిటీని ఏర్పాటు చేసే అధికారం కూడా గ్రామసభకే వుంది. అలాగే, అటవీ సంరక్షణ, నిర్వహణల కొరకు ఉద్దేశించబడిన ప్రణాళికలను ఆమోదించడానికి లేక వీటిని అటవీ శాఖ కార్యాచరణ ప్రణాళికల (యాక్షన్–ప్లాన్స్)తో సమన్వయ పరచడానికి సహితం గ్రామ సభే అసలైన అధికార యంత్రాంగం.

వాతావరణ, అటవీ మరియు పర్యావరణ పరివర్తన మంత్రిత్వశాఖ (MOEFCC) ఇప్పటికే అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ, అడవులను ప్రైవేట్ పరిశ్రమలు యదేచ్ఛగా వాడుకొనేందుకు వీలుగా మార్గదర్శక సూత్రాలను రూపొందించిన సంగతిని కూడా ఇక్కడ ప్రస్తావించుకోవాలి. ఆదివాసీల అటవీ భూమి హక్కులకు ప్రస్తుత క్యాంప బిల్లు రెండవ అతిపెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. ఏవైనా అటవీ భూములను అటవేతర ప్రయోజనాలకు మళ్లించినందుకుగానూ సంబంధిత ఏజన్సీ (సంస్థ) పరిహారంగా అప్పగించిన ఖాళీప్రదేశంలో నష్టపరిహార అడవులను పెంచడం అనేది ఈ క్యాంప బిల్లు ప్రధాన కర్తవ్యం. అయితే కలప ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకును సరఫరా చేయడానికి వీలుగా రెవిన్యూ మరియు ఇతర అటవీ ప్రాంతమంతటా అధిక వాణిజ్య విలువ కలిగిన ఒకేరకమైన వృక్ష జాతులను పెంచాలన్న అటవీశాఖ ప్రస్తుత విధానంనకు ఈ క్యాంప బిల్లు మరింత బలం చేకూరుస్తుంది.



అటవీ శాఖ పరిభాషలో 'సహజ అటవీ పెంపకం' (నేచురల్ ఫారెస్ట్

నిజానికి ప్రభుత్వం చేపట్టే గనుల త్రవ్వకం, భారీ ప్రాజెక్టులు మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాల వల్ల అటవీ సంపదకు వాటిల్లే నష్టానికి బదులుగా ఆదివాసులకు తగిన నష్టపరిహారం ఇప్పించేందుకు వీలుగా ఏవిధమైన న్యాయ నిబంధనలు, చట్టాలు అమలులో లేవు. ఇటువంటి తరుణంలో ప్రస్తుత క్యాంపబిల్లు మరింత ముప్పు కలిగిస్తుంది.

మేనేజ్‌మెంట్) అంటే, కేవలం ప్రస్తుతం ఉన్న టేకు మొక్కలను కాపాడడం, వాటికి సంబంధించి ఆచరణిలో గల పద్ధతులు, ఆలోచనలను కొనసాగించడంతోపాటు తరచూ తుప్పలను నరికి బాగుచేస్తుండడం, వెదురు పొదల సంరక్షించడం, ఖాళీ ప్రదేశాల్లోనూ, బోడి కొండలపైన ఎర్ర చందనం, యూకలిప్టస్ జాతులు, సిల్వర్ ఓక్, గంధపు చెట్లు, టేకు మాత్రమే కాకుండా ఇతర గట్టి కలప జాతిమొక్కల పెంపకం మాత్రమేనని చెప్పాలి.

ప్రస్తుత అటవీ అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఆదివాసీలను తమ జీవన హక్కుల నుండి నిర్వాసితులను చేస్తున్నాయి. అంతకంతకూ వారిని ప్రక్కకు నెట్టి వేస్తున్నాయి. నిజానికి ప్రభుత్వం చేపట్టే గనుల త్రవ్వకం, భారీ ప్రాజెక్టులు మరియు ఇతర అభివృద్ధి కార్యకలాపాల వల్ల అటవీ సంపదకు వాటిల్లే నష్టానికి బదులుగా ఆదివాసులకు తగిన నష్టపరిహారం ఇప్పించేందుకు వీలుగా ఏవిధమైన న్యాయ నిబంధనలు, చట్టాలు అమలులో లేవు. ఇటువంటి తరుణంలో ప్రస్తుత క్యాంపబిల్లు మరింత ముప్పు కలిగిస్తుంది. కాబట్టి ఈ క్యాంప బిల్లును తక్షణం నిలిపివేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 క్రింద ఆదివాసీలు మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసులకు కల్పించబడిన అటవీ భూమి హక్కులు మరియు న్యాయచట్రాలకు అనుగుణంగా బిల్లులో తగిన సవరణలను చేసిన తరువాత మాత్రమే దీన్ని ప్రవేశపెట్టాలి. లేదంటే, ఈ క్యాంప బిల్లు కేవలం అటవీశాఖ పెత్తనం ఇక ముందు కూడా నిరాటంకంగా కొనసాగడానికి మాత్రమే పనికి వస్తుంది. ఆదివాసీలకు జరిగిన చారిత్రక అన్యాయం ఒక దురదృష్టకర వారసత్వంగానే ఎప్పటికీ మిగిలిపోతుంది.



**డా॥ పల్లా త్రినాధరావు,** అడ్వకేట్
సెల్ : 9618296682
(అనువాదం : ఎల్. మల్లిక్)



గడంత సానికి, ముంతంత కొప్పు? (జొన్న కంకి)





## గిరిజన ప్రాధమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ

గిరిజన ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాల (GPs) ల్లో 1,2 తరగతుల బోధనలో ప్రస్తుతం కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (CRTs) బోధనా నైపుణ్యాలను మెరుగుపరచేందుకు రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో ఈ తరహా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడడం ఎంతో ఆనందంగా ఉందని శిక్షణను ప్రారంభిస్తూ సి.ఎం.ఒ. (CMO) చెప్పారు. 2017 ఫిబ్రవరి 18 & 19 రెండు రోజులపాటు జరిగిన కార్యక్రమంలో ఒకటి, రెండు తరగతుల్లోని కాంట్రాక్ట్ టీచర్లకు వేరు వేరు సబ్జెక్టులకు సంబంధించిన వివిధ పాఠ్యాంశాలను బోధించాల్సిన పద్ధతులు, వ్యక్తిగత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, రికార్డుల నిర్వహణ మొదలైన అంశాలపై అనుభవజ్ఞులైన ప్రభుత్వ పాఠశాలల రెగ్యులర్ ఉపాధ్యాయులచే ఈ శిక్షణ ఏర్పాటుచేయబడిందని ఆయన అన్నారు.

కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు బోధన మరియు ఇతర వృత్తి నైపుణ్యాలను తక్షణం పెంపొందించవలసిన అవసరం ఎంతో ఉందని గుర్తించిన తాను విషయాన్ని పి.ఒ., ఎ.పి.ఒ., మరియు డి.డి. గార్ల దృష్టికి తీసుకొని వెళ్ళడమే కాకుండా, వారి అనుమతిని పొంది, ప్రస్తుత శిక్షణకు ఏర్పాటు చేసినట్లు సి.ఎం.ఒ. తెలిపారు. ఈ శిక్షణ ఏర్పాటు విషయంలో ఆదివాసీల సుస్థిర అభివృద్ధి సాధనలో ప్రత్యామ్నాయ విద్యాభివృద్ధి మార్గాలతో సహా ఇతర అనేక అంశాలపై ఎప్పటి నుండో ఈ ప్రాంతంలో పనిచేస్తున్న లయ స్వచ్ఛంధ సంస్థ ఆర్థిక సహకారాన్ని భాగంగా అందించడంతోపాటు, వారు పని చేసే అంశాలలో ముఖ్య అంశం, నేడు ప్రాణికోటి మనుగడకు పెను సవాలు కానున్న వాతావరణ పరివర్తన సమస్యపై టీచర్లకు ప్రాథమిక అవగాహనను కల్పించేందుకు కూడా అంగీకరించిందని చెబుతూ, ఇందుకు సంస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలల్లో 1,2 తరగతుల బోధనలో ప్రస్తుతం కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ బోధనా నైపుణ్యాలను మెరుగుపరచేందుకు రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో ఈ తరహా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడడం జరిగింది.

శిక్షణ ప్రారంభ సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సుబ్బారావు గారు ఉపాధ్యాయునిగా తన అనుభవాలను క్రొత్తగా వృత్తిలో చేరిన తోటి ఉపాధ్యాయులతో పంచుకొన్నారు. టీచరుకు ఓర్పు, సహనం, నిష్ఠ, కష్టించి పనిచేసే తత్వం, వృత్తి దక్షత, తన బాధ్యతలను గుర్తెరిగి వుండడం చాలా ముఖ్యం, ఏదైనా ఒక విద్యా వ్యవస్థ బాగుండాలంటే, ముందు అక్కడి ప్రాథమిక విద్యా వ్యవస్థ అంటే పునాది బాగుండాలి, అందుకు ఒకటి,రెండు మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకొని, తరగతుల్లోని టీచర్లు కీలకం, అది గ్రహించి, ఇలాంటి శిక్షణల ద్వారా మరింత విజ్ఞానం, వృత్తి నైపుణ్యాలు నేర్చుకొని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలకు ఎదుగుతూ ఉండాలని ఆయన ట్రైనీస్‌ను కోరారు.





కార్యక్రమానికి హాజరైన డి.డి. గారు (డా.వి. నాయక్) సాధారణంగా ఆదివాసీ ప్రాంతాలలో ఉన్నత స్థాయి (హై స్కూల్) విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఈమధ్య అంతగా బాగుండడం లేదని తమ పరిశీలనలో తెలుస్తుందని, ప్రాథమిక స్థాయి దాటి 3వ తరగతిలో హైస్కూల్‌లో చేరే పిల్లల ప్రమాణాలు నాసిరకంగా ఉండడం వల్ల దాని ప్రభావం చివరి వరకూ కొనసాగుతుందని, ఒకటి, రెండు తరగతులలో బోధన బాగుంటే, హైస్కూల్ స్థాయిలో విద్యా ప్రమాణాలు బాగుంటాయి. అందుకు మీరంతా తప్పక కృషి చేయాలని కోరారు.



శిక్షణా తరగతుల నిర్వాహకులలో ఒకరైన రాంగోపాల్ మాష్టారు ఉపాధ్యాయులు తెలుసుకోవలసిన ముఖ్య అంశాల జాబితాను వివరించారు. అవి

1. స్కూల్ ప్రార్థన నిర్వహణకు సంబందించిన అంశాలు
2. పాఠ్యాంశాలు, పాఠ్యేతర అంశాలు
3. పాఠశాలలో నిర్వహించాల్సిన రికార్డులు, రిజిష్టర్లు మొదలైనవి.
4. 1,2 తరగతులకు సంబందించిన బోధనా అంశాలు
5. విద్యార్థులకు అక్షరాలు నేర్పే విధానం
6. తరగతి నిర్వహణ, బహుళ తరగతి నిర్వహణ
7. సి.సి.ఇ. (CCE) కి సంబంధించిన అంశాలు
8. విద్యార్థులకు గ్రేడింగ్ ఇచ్చే విధానం
9. పాఠశాల విద్యార్థులకు టి.ఎల్.ఎం, ఎం.డి.ఎం. & ఎల్.ఎస్.ఆర్. డబ్ల్యూ, సామర్థ్యాలు నేర్పుట
10. గణితంలో చతుర్విద ప్రక్రియలు నేర్పు పద్ధతి
11. ఒకటవ తరగతిలో పిల్లవానికి భాషను నేర్పు విధానం

**ప్రాథమిక స్థాయి దాటి 3వ తరగతిలో హైస్కూల్‌లో చేరే పిల్లల ప్రమాణాలు నాసిరకంగా ఉండడం వల్ల దాని ప్రభావం చివరి వరకూ కొనసాగుతుందని, ఒకటి, రెండు తరగతులలో బోధన బాగుంటే, హైస్కూల్ స్థాయిలో విద్యా ప్రమాణాలు బాగుంటాయి అని డి.డి.గారు అన్నారు.**

"పిల్లవానికి తెలిసిన విషయం నుండి మొదలు పెట్టి, ఆ తరువాత తెలియని విషయాలు నేర్పడం" బోధనలో ప్రాథమిక సూత్రమని ఆయన తెలిపారు.

బి. అప్పారావు మాష్టారు పిల్లవాడు భాషను ఏ విధంగా నేర్చుకొంటాడో చెబుతూ, పరిసరాలు, అనుభవాల పాత్ర ఏమిటనేది వివరించారు. ఒక మంచి ఉపాధ్యాయునికి ఉండాల్సిన ముఖ్య లక్షణాలుగా సమయపాలన, ఓర్పు, సహనం, వ్యక్తిగత ప్రవర్తన, వాక్చాతుర్యం, వస్త్రధారణల యొక్క పాత్రను గురించి ట్రైనీలతో చర్చించారు. పిల్లలకు అక్షరాలను నేర్పేటప్పుడు పాటించాల్సిన క్రమం ఉదాహరణకు మొదటిగా సరళ అక్షరాలు, తరువాత గుణింతాలు, 2వ తరగతిలో వర్ణమాల పునఃశ్చరణ, చివరిగా ఒత్తులు (ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు, సంశ్లేషాక్షరాలు) గురించి వివరించారు. సూరినాయుడు మాష్టారు తెలుగు పాఠ్య పుస్తకంలోని ముఖచిత్ర (Face sheet) ప్రాముఖ్యత గురించి చెప్పారు. విద్యార్థిలో – వినడం, ఆలోచించడం, మాట్లాడడం, ధారాళంగా చదవడం, వ్రాయడం, స్వీయ రచన, పదజాలం, సృజనాత్మకత, భాషపై పట్టు, ప్రశంస మొదలైన సామర్థ్యాల పెంపు గురించి బోధించారు.



గోవింద్ మాష్టారు, 'మెదడుకు మేత' అనే పేరుతో కొన్ని చిక్కు ప్రశ్నలు, తమాషా లెక్కలతో విద్యార్థుల ఆలోచనాశక్తి, బుద్ధికుశలత, సృజనాత్మకతలను పెంచడం గురించి సహేతుకంగా వివరించారు. అలాగే పాటలు, నృత్య, రూపకాల ద్వారా పాఠ్యాంశాలను ఎలా బోధించాలో వీరు ప్రత్యక్షంగా చేసి చూపించారు.



**నేతి కుండ నేలన బెట్టి, ఉత్త కుండను ఉట్టి మీద పెట్టినట్లు**

లయ సంస్థకు చెందిన రచయిత (మన్నెంలో పత్రిక సంపాదకవర్గ సభ్యులు) మల్లిక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యావరణ పరివర్తన సమస్య గురించి వివరించారు. నేడు ప్రకృతిలో లేక సృష్టిలో మానవ జోక్యం కారణంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు, గ్రీన్ హౌస్ గ్యాసెస్ ప్రాముఖ్యత, వాటి పెరుగుదల ఫలితంగా పెరుగుతున్న భూతాపం (గ్లోబల్ వార్మింగ్), ఇందుకు కారణాలు, అభివృద్ధి పేరుతో వ్యవసాయ రంగం నుండి అణుధార్మిక రంగం దాకా మితిమీరి జరుగుతున్న ఇంధన వనరుల నుండి అత్యాధునిక పరికరాల వాడకం దాకా వివిధ కార్యకలాపాల పాత్ర, క్లైమేట్ చేంజ్ ఫలితంగా ఆదివాసీ సమాజంతో సహా అల్పసంఖ్యాక, బడుగు, బలహీన వర్గాలకు ఎదురవుతున్న అనేక అనర్థాలు, దీన్ని ఎదుర్కొనడానికి వ్యక్తిగత స్థాయి నుండి ప్రభుత్వాల స్థాయి వరకూ తక్షణం చేపట్టాల్సిన చర్యలు, భవిష్య ప్రణాళికలు వంటి అనేక అంశాలపై ఆయన చర్చించారు.

నేడు ప్రకృతిలో లేక సృష్టిలో మానవ జోక్యం కారణంగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు, గ్రీన్ హౌస్ గ్యాసెస్ ప్రాముఖ్యత, వాటి పెరుగుదల ఫలితంగా పెరుగుతున్న భూతాపం (గ్లోబల్ వార్మింగ్), ఇందుకు కారణాలు మల్లిక్ వివరించారు

ఈ శిక్షణ తమ రోజువారీ బోధనా జీవితంలో చాలా ఉపయోగ పడుతుందని, ఏ విధమైన ఉపాధ్యాయ శిక్షణా లేని తమలో చాలా మందికి, దీని ద్వారా ఎన్నో బోధనా సామర్థ్యాలను నేర్చుకొనగలిగే అవకాశం వచ్చిందని, అలాగే నేటి ముఖ్య సమస్య వాతావరణ మార్పుపై కూడా మంచి అవగాహన కలిగిందని, ట్రైనర్స్ చాలా బాగా బోధించారని శిక్షణలో పాల్గొన్న ఎక్కువ మంది ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.



**– రిపోర్టింగ్ కమిటీ**

---

*(28వ పేజి తరువాయి భాగం...)*

**3. ఆలస్యపు చెల్లింపుకు నష్టపరిహారం :** పేరా 29, షెడ్యూలు 11 ప్రకారం ఉపాధి హామి పథకంలో 15 రోజుల లోపు వేతనాల చెల్లించకపోతే రోజుకు 0.05% చొప్పున ప్రభుత్వం ఆలస్యానికి అదనంగా సొమ్ము (నష్ట పరిహారం) చెల్లించాలి. దురదృష్టవశాత్తు రాష్ట్రాల్లో ఆలస్యానికి నష్టపరిహారం చెల్లింపులో 2 ప్రధాన సమస్యలు ఎదురవుతున్నాయి. మొదటిది ఏ మాత్రం పారదర్శకత లేకుండా ఈ నష్టపరిహారాన్ని ఏకపక్షంగా ఖరారు చెయ్యడం. రెండవది – ఖరారు చేసిన నష్టపరిహారాన్ని సైతం చెల్లించకపోవడం. తెలంగాణా రాష్ట్రంలో 2014-15 నుండి 2016-17 మధ్య కార్మికులకు సుమారు 15 కోట్లు చెల్లించాల్సి వుండగా ఇప్పటివరకూ కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారు. అలాగే ఆంధ్రలో 13.6 కోట్లు పెండింగులో ఉంది. సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల తరువాత కూడా పరిస్థితుల్లో ఏ మార్పు రాకపోవడం ఎంతో గమనార్హం.

**పేరా 29, షెడ్యూలు 11 ప్రకారం ఉపాధి హామి పథకంలో 15 రోజుల లోపు వేతనాల చెల్లించకపోతే రోజుకు 0.05% చొప్పున ప్రభుత్వం ఆలస్యానికి అదనంగా సొమ్ము (నష్ట పరిహారం) చెల్లించాలి.**

**ఇటువంటి పరిస్థితుల్లో –**

★ 2017-18 సంవత్సరానికి లేబర్ బడ్జెట్టును కనీసం 1450 లక్షల పనిదినాలకు పెంచడం.

★ జిల్లా కలెక్టర్లు పెండింగ్ వేతనాల చెల్లింపుకు వారాంతపు సమీక్షలు జరపడం.

★ ఉపాధి హామీ పథకంలో ఆలస్యానికి చెల్లించిన నష్టపరిహార వివరాలను వెబ్‌సైటులో ప్రదర్శించడం జరగాలి.

'ఉపాధి హామీ చట్టం సమాజంలో సాంఘిక సంక్షేమం మరియు సామాజిక న్యాయం నెలకొల్పడం కొరకు రూపొందించబడిన చట్టమని, కాబట్టి దాని అమలు కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చెయ్యాలని' సుప్రీం కోర్టు చెప్పిన మాటలు మన ప్రభుత్వాలకు ఇకనైనా శిరోధార్యం చెయ్యాలి.



**బి. చక్రధర్,** మొబైల్ 92465 22344






## శంకరన్ తాత ఆటల బడులు

తూర్పు కనుమలు అడవులతో నిండిన ప్రాంతం. విశాఖ మన్యం 11 మండలాలకు విస్తరించివుంది, ఈ మన్య ప్రాంతంలో లోతట్టు అడవులలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలలో "కోందులు" ఒకరు. వీరిని ఆదిమ తెగలకు చెందిన ఆదివాసీలుగా ప్రభుత్వం గుర్తించింది.

ఎలాంటి రహదారి సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లో పూర్తిగా అటవీ భూములపై ఆధారపడి కోందు ఆదివాసీలు జీవిస్తున్నారు. వందల గ్రామాలలో నేటికీ ప్రభుత్వ పాఠశాలలు లేవు. ఒక వేళ వున్నా ఉపాధ్యాయులు రారు. మారుమూల గ్రామాలలో 'ప్రత్యామ్నాయ పాఠశాల' పేరుతో గతంలో ప్రభుత్వం ప్రారంభించిన బడులను తరువాత మూసివేసింది. ఆ తరువాత 'సేటిలైట్ స్కూల్స్' అనే కొత్త పేరుతో మళ్లీ మొదలు పెట్టి వాటిని కూడా తీసేసింది. ఇరవై (20) మంది కంటే తక్కువ విద్యార్థులు వున్నారనే సాకుతో మరి కొన్ని గ్రామాలలో ప్రభుత్వ బడులను సహితం ఉపసంహరించుకుంది.

**పరిమిత వనరులతో కనీసం కొన్ని గ్రామాలకైనా పాఠశాలలను అందించాలనే సంకల్పంతో 2015 జనవరిలో 'శంకరన్ తాత ఆటల బడి' పేరున 10 పాఠశాలలను ప్రత్యేకించి 10 కోందు ఆవాస గ్రామాలలో ప్రారంభించటం జరిగింది. 2016 ఏప్రిల్ నాటికి ఇలాంటివి మొత్తం 17 పాఠశాలలను ప్రారంభించగలిగాము. ఆటలబడికి వస్తున్న బాల, బాలికలందరూ వారి వారి కుటుంబాలలో మొదటి తరం విద్యార్థులు.**

ఈ నేపథ్యంలో, పరిమిత వనరులతో కనీసం కొన్ని గ్రామాలకైనా పాఠశాలలను అందించాలనే సంకల్పంతో 2015 జనవరిలో 'శంకరన్ తాత ఆటల బడి' పేరున 10 పాఠశాలలను ప్రత్యేకించి 10 కోందు ఆవాస గ్రామాలలో ప్రారంభించటం జరిగింది. 2016 ఏప్రిల్ నాటికి ఇలాంటివి మొత్తం 17 పాఠశాలలను ప్రారంభించగలిగాము. ఆటలబడికి వస్తున్న బాల, బాలికలందరూ వారి వారి కుటుంబాలలో మొదటి తరం విద్యార్థులు.

తమిళనాడులో జన్మించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ ఎస్.ఆర్. శంకరన్ తన జీవితం మొత్తం ఆదివాసీలు, దళిత బహుజన వర్గాల సంక్షేమానికి ధార పోసిన మహనీయుడు. ఐ.టి.డి.ఎ.(ITDA) నుండి అటవీ హక్కుల చట్టం వరకు అనేక ప్రగతిశీల సంక్షేమ శాసనాలు, విధానాలన్నిటిలో శంకరన్ గారి కృషి వుంది. శ్రీ శంకరన్ గారికి, ఘన నివాళిగా ఆయన పేరున "శంకరన్ తాత ఆటల బడి" ని 17 ఆవాస గ్రామాలలో మేము నిర్వహిస్తున్నాం. సగటున 20 మంది చొప్పున బాల బాలికలు ఈ పాఠశాలలకు వస్తున్నారు.

గుడినిండా నీళ్ళుపోసి, గుడికి తాళంవేసి, లంక తగులబెట్టి, ముండ మొత్తుకున్నది? (అన్నం ఉడకడం)

ఆసక్తి, నిబద్ధత కల్గిన స్థానిక యువతీ, యువకులనే ఉపాధ్యాయులుగా తీసుకొని, వారికి తగిన శిక్షణ ఇచ్చి, ఈ పాఠశాలలను నిర్వహిస్తున్నాం. ఈ యువతీ, యువకులలో ఎక్కువమంది కోందు తెగకు చెందిన వారే కావడం మరో విశేషం దాంతో వారు అటు తెలుగులోను, ఇటు తమ మాతృభాష "కోందు" లోనూ పిల్లలకు చదువు నేర్పగలుగుతున్నారు.



"చదువంటే కేవలం బట్టీ పట్టడం, దిద్దడం కాదని" అంటారు డా॥ పి.డి.కె. రావు గారు. పిల్లల యొక్క సహజ లక్షణాలకు అనుగుణంగా ఆట పాటలద్వారా చదువును వారు 'సరదాగా' నేర్చుకోవాలంటారు. పిల్లలు తమకు తెలియకుండానే చదువు నేర్చుకోవాలి. ఇందుకోసం పి.డి.కె. రావు గారి "సాధన" సంస్థ పిల్లలకోసం అభినయ గేయాలు, కృత్యాలు, ఆటలను రూపొందించింది. సాధన సంస్థ రూపొందించిన ఈ పాఠ్య ప్రణాళిక తీసుకొని శంకరన్ తాత ఆటలబడి నడుపుతున్నాం. ఆటలబడి విద్యా వాలంటీర్స్ అందరూ సాధన సంస్థ వద్ద శిక్షణ తీసుకున్నవారే.

బడి నడుపుటకు కావలసిన ప్లాను గ్రామస్థుల సహకారంతో నిర్మిస్తాం కాబట్టి ప్రభుత్వం నుండి గుర్తింపు లేనందున ఇక్కడ పిల్లలకు మధ్యాహ్న భోజనం లేదు. అయినా తల్లిదండ్రులు సంతోషంగా వున్నారు. ఎందుకంటే మాబడి నెలలో కనీసం 20 రోజులకు తక్కువగాకుండా నడుస్తుంది. అదే ప్రభుత్వ పాఠశాలలైతే ఎప్పుడు తెరుస్తారో ఎవరికి తెలీదు.


**"చదువంటే కేవలం బట్టీ పట్టడం, దిద్దడం కాదని" అంటారు డా॥ పి.డి.కె. రావు గారు. పిల్లల యొక్క సహజ లక్షణాలకు అనుగుణంగా ఆట పాటలద్వారా చదువును వారు 'సరదాగా' నేర్చుకోవాలంటారు. పిల్లలు తమకు తెలియకుండానే చదువు నేర్చుకోవాలి.**


**విహార యాత్ర :**

2016 నవంబరు 14 జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 17 పాఠశాలల నుండి 70 మంది బాల బాలికలకు విహారయాత్ర నిర్వహించాం. 13వ తేది రాత్రికి వారు అనకాపల్లి చేరుకున్నారు. 14 ఉదయం అనకాపల్లి నుండి విశాఖపట్నంకు వారు రైలుబండిలో ప్రయాణం చేసారు. వారు రైలు చూడటం, అందులో ఎక్కడం అదే మొదటిసారి. విశాఖపట్నంలోని కైలాసగిరి కొండపై నుండి సముద్రాన్ని చూసి వారు ఆశ్చర్యపడ్డారు.

సాయంత్రం 5 గంటలకు ఆర్.కె. బీచ్‌లో మా పిల్లలు "ఫ్లాష్ మాబ్" నిర్వహించారు. సాధారణంగా ఫ్లాష్‌మాబ్ మహానగరాలల్లోని ధనిక వర్గాల పిల్లలు ఎ.సి. షాపింగ్ మాల్స్‌లో పాశ్చాత్య సంగీతానికి నృత్యం చేస్తుంటారు. కాని మా ఆటల బడి పిల్లలు తాము నేర్చుకున్న అభినయ గేయాలను ప్రజలముందు ప్రదర్శించారు. కొండకోనల్లో పుట్టి పెరిగిన ఈ కోందు బాలలు విశాఖపట్నం వంటి నగరానికి రావడమే మొదటిసారి, అయినా వారు చక్కగా, ధైర్యంగా ప్రజల ముందు ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనను సీనియరు విశ్రాంతి ఐ.ఎ.ఎస్. ఆధికారి ఇ.ఎ.ఎస్. శర్మ, వారి సతీమణి రాణి శర్మ, లయ సంస్థ వ్యవస్థాపకులు నఫీజా, డానిక్ డిసౌజా, సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక (VFRTI) వ్యవస్థాపక కన్వీనరు బి. రామకృష్ణరాజు, అనకాపల్లి ఫిలిం సొసైటి గౌరవ అధ్యక్షులు తమ్మన సుబ్బారావు గార్లతోపాటు పట్టణంలోని జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, బీచ్‌కు వచ్చిన ప్రజలు చూసి ఆనందించారు. మా ఆటలబడి విధ్యార్థులను అభినందించారు.





మూడవ తరగతిస్థాయి వరకు బాలలను తయారు చేసి, ఆ తరువాత వారిని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించడం మా 'శంకరన్ తాత ఆటల బడి' లక్ష్యం.

**పి.ఎస్. అజయ్‌కుమార్**
అచ్చియ్యపేట







## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**వై. రామవరం మండలంలో రెండు పంచాయతీల్లోని రెండు గ్రామాలు 1. దాలిపాడు పంచాయతీ, దాలిపాడు గ్రామం, నుసిలిమెట్ట వీధిలోనూ, పాతకోట పంచాయతీ పాతకోట గ్రామంలోనూ, అడ్డతీగల మండలంలో పులిగోగులపాడు పంచాయితీ, మాలయపాకలు గ్రామంలోనూ, అలాగే రాజవొమ్మంగి మండలంలో వెలగలపాలెం గ్రామంలోనూ జరిగాయి. మొత్తంమీద 246 మంది ఆదివాసీ మహిళలు వీటిలో పాల్గొన్నారు.**

మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయ సంస్థ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో వివిధ ఆదివాసీ గ్రామాల్లో సమావేశాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహింపబడ్డాయి. వీటి నిర్వహణకు తూర్పు గోదావరి జిల్లాలో వనజ (వన నారీ జాగృతి) మరియు విశాఖ జిల్లాలో వికాసిని మహిళా సి.బి.ఒ.లు (కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్) ప్రధాన పాత్ర పోషించాయి. అలాగే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దాదాపుగా 20 గ్రామాల్లో ఆయా గ్రామ స్థాయి సంఘాలు (సి.బి.ఒ.లు) ఈ వేడుకలు నిర్వహించాయి. ఆదివాసీ యువత చురుకైన పాత్ర పోషించింది.

**తూర్పు గోదావరి జిల్లా :** జిల్లాలో మొత్తం మూడు మండలాల్లో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. అవి, వై. రామవరం మండలంలో రెండు పంచాయతీల్లోని రెండు గ్రామాలు 1. దాలిపాడు పంచాయతీ, దాలిపాడు గ్రామం, నుసిలిమెట్ట వీధిలోనూ, పాతకోట పంచాయతీ పాతకోట గ్రామంలోనూ, అడ్డతీగల మండలంలో పులిగోగులపాడు పంచాయితీ, మాలయపాకలు గ్రామంలోనూ, అలాగే రాజవొమ్మంగి మండలంలో వెలగలపాలెం గ్రామంలోనూ జరిగాయి. మొత్తంమీద 246 మంది ఆదివాసీ మహిళలు వీటిలో పాల్గొన్నారు.

**నుసిలిమెట్టవీధి గ్రామం :** ఇక్కడ జరిగిన సమావేశంలో స్థానిక ఎం.పి.టి.సి. పల్లాల విశ్వమ్మ, వార్డు మెంబర్లు లక్ష్మమ్మ మరియు కాసులమ్మ, వై. రామవరం సబ్-ఇనస్పెక్టర్ (SI) సతీష్‌బాబు, 'వనజ' కార్యకర్త సూంత్రు గంగాభవాని, గిరిజన దీపిక కార్యకర్త అమ్మాణి, లయ సంస్థ, మహిళా విభాగ నిర్వాహకురాలు ఎ. పద్మావతి వేదికను అలంకరించారు.

ఈ సందర్భంగా ఎం.పి.టి.సి. మాట్లాడుతూ మహిళలు మంచి చదువులు చదువుకొంటే, ప్రతి ఒక్క మహిళా సాధ్యమైనంత ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని అన్నారు. అయితే మహిళ అన్ని రంగాలలోనూ పూర్తి స్థాయిలో నిలదొక్కుకోవాలంటే, చదువుతో పాటు తగిన ధైర్య, సాహసాలు కూడా పెంచుకోవడం అవసరమని కూడా చెప్పారు. ఎస్.ఐ. సతీష్‌బాబు గారు మహిళను ఉద్దేశించి, ఆదివాసీ మహిళలు అన్ని రంగాలలోనూ ముందుకు రావాలి. నేడు మహిళలు చదువుకోడానికి బాగానే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఇక్కడ ఎవరైనా బాలికలు చదువుకోడానికి డబ్బులు లేక స్కూల్, కాలేజీ మానేసినట్లయితే, నేను వారిని నా సొంత ఖర్చుతో చదివించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పగా కరతాళ ధ్వనులతో సభికులంతా ఆయనను అభినందించారు.



**బందరు బడాయి, గుంటూరు లడాయి**

సూంట్రు శుభలక్ష్మి తమ సమస్యల గురించి మాట్లాడుతూ, క్యాస్ట్ (caste) సర్టిఫికెట్టులు మాకు రావడం లేదు. 50 సంవత్సరాల క్రితం చదువుకున్న వారికి ఇచ్చిన సర్టిఫికెట్స్ ఇప్పుడు తెమ్మంటే ఎలా తేగలము, అయినా అప్పట్లో మా ఎవరికి ఇలాంటి సర్టిఫికెట్లు లేవు. అందువల్ల మేము మా పిల్లల్ని చదివించలేక పోతున్నామని అన్నారు. ఈ విషయంపై మండల స్థాయి సమావేశంలో చర్చిస్తామని ఎం.పి.టి.సి. హామీ ఇచ్చారు. వేదికను అలంకరించిన ఇతర వక్తలు మహిళల అభివృద్ధి, ఆర్థిక స్థితిగతులు, మహిళా సమానత్వం, స్త్రీలకు ఎదురవుతున్న ఇబ్బందులు వంటి పలు అంశాలపై ప్రసంగించడంతో పాటు, గతంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన పలువురు మహిళా మణులను గుర్తు చేసుకొంటూ, నేటి స్త్రీలు వారిని ఆదర్శంగా తీసుకొని, వారి బాటలో సాగాలని సలహాలు ఇచ్చారు. గిరిజన దీపిక సంస్థ నుండి విచ్చేసిన అమ్మణి గారు సభలో నలుగురు స్త్రీలను ఎంపిక చేసి, వారికి చీరలు పంచిపెట్టారు.



**వెలగలపాలెం** గ్రామంలో నిర్వాహకులు మహిళలు, బాలికలకు ఆటల పోటీలను నిర్వహించి, గెలిచిన వారికి వివిధ బహుమతులను అందజేశారు. మాలయపాకలు, పాతకోట గ్రామాలలోని మహిళలు ఈ రోజును ఒక సంప్రదాయ పండుగ దినంగా జరుపుకొన్నారు. గ్రామ స్త్రీలంతా కలసి నందలాటలు ఆడుకొన్నారు. ఆదివాసీ స్త్రీల అభ్యున్నతికి అవసరమైన వివిధ చర్యలపై ఇక్కడి సమావేశాల్లో చర్చలు జరిగాయి. లయ సంస్థ నుండి గౌరీ శంకర్, 'వనజా' నుండి చంద్రావతి, పూసం లక్ష్మి, బొడ్డగండి సర్పంచ్ మరిగెల నర్సమ్మ, పాతకోట సర్పంచ్ బాబూరావు తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**సూంట్రు శుభలక్ష్మి తమ సమస్యల గురించి మాట్లాడుతూ, క్యాస్ట్ (బీబిరీశిలి) సర్టిఫికెట్టులు మాకు రావడం లేదు. 50 సంవత్సరాల క్రితం చదువుకున్న వారికి ఇచ్చిన సర్టిఫికెట్స్ ఇప్పుడు తెమ్మంటే ఎలా తేగలము, అయినా అప్పట్లో మా ఎవరికి ఇలాంటి సర్టిఫికెట్లు లేవు. అందువల్ల మేము మా పిల్లల్ని చదివించలేక పోతున్నామని అన్నారు. ఈ విషయంపై మండల స్థాయి సమావేశంలో చర్చిస్తామని ఎం.పి.టి.సి. హామీ ఇచ్చారు.**

**విశాఖ జిల్లా, పాడేరు ప్రాంతం :** ఓల్గా పంచాయితీ జాంక్రంపుట్టు గ్రామంలో వికాసిని మహిళా సి.బి.ఓ. ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓల్గా మరియు మత్స్యపురం పంచాయితీల నుండి సుమారుగా 100 మంది ఆదివాసీ మహిళలు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎం.పి.టి.సి. ధర్మయ్య మహిళలకు ఎన్నో ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు మరియు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. వాటి గురించి అవగాహన చేసుకొని, చక్కగా ఉపయోగించుకోవాలి. అంతేకాని కేవలం వంటింటికి పరిమితం కావడం సరికాదు. ఈ విషయంలో మన ఆదివాసీ ప్రాంత స్త్రీలు బయటి మహిళలతో పోలిస్తే, చాలా వెనుకబడి ఉన్నారు దీని నుండి మెరుగుపడాలని ఆయన అన్నారు.

మాజీ మహిళా సర్పంచ్ అప్పలనరసమ్మ గారు మన గ్రామాలలో మహిళలు చట్ట సభలలో పాల్గొనే స్థాయికి రావాలి, ఆ స్థాయికి రావాలంటే కనీసం వచ్చే మహిళా దినోత్సవ సభలోనైనా మాలాంటి మహిళలు మరింత ఎక్కువ మంది పాల్గొని, మహిళా సదస్సులపై చర్చించుకోగలిగితే, సమస్యల పరిష్కారం చాలా వరకు సాధ్యం అవుతుంది. 'పెసా' ప్రెసిడెంట్, సెక్రటరీలు మహిళా పరిస్థితులలో మార్పులు రావాలంటే, గ్రామాల నుండి, ఎవరికి వారు మొదటిగా మన ఇంటి నుండే రావాలని అనుకొని, అందుకు కృషి చేయాలి అన్నారు.

వికాసిని గ్రూపు ప్రతినిధులు ఇందిర, గున్నమ్మ మాట్లాడుతూ ఆదివాసీ స్త్రీలు కనీసం 2030 నాటికైనా అన్నిటా ముందు ఉండాలని, కుటుంబ సమస్యలను కుటుంబ స్థాయిలోనే పరిష్కరించుకోగలగిన శక్తి, సామర్థ్యాలను వీరు సాధించుకోవాలని ఆశించారు. లయ సంస్థ నుండి ఎన్. శ్రీను, బొంజబాబు కూడా తమ సందేశాలను ఇచ్చారు.





**- పరిచయ్ టీం**






## ఉపాధి హామి పథకం - సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల అమలు తీరు

కరువుతో సతమతమవుతున్న ఆంధ్ర, తెలంగాణాలతో పాటు మరో 11 రాష్ట్రాలకు సంబంధించిన పౌరులకు నష్టపరిహారం మరియు ఉపశమనాలను సరిగా అందించేలా ప్రభుత్వాలను ఆదేశించమని సుప్రీం కోర్టును కోరుతూ ఢిల్లీకి చెందిన స్వరాజ్ అభియాన్ అనే సంస్థ 2015 సంవత్సరంలో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. వరుసగా 2వ సంవత్సరం కూడా కరువు పరిస్థితులు నెలకొన్న కారణంగా ఉపాధి కొరవడడం, సామూహిక వలసలు, పౌష్టికాహార లేమి, ఆకలి చావులు పెరగడంతో పాటు, రైతులకు అప్పుల భారం పెరిగి, రైతుల ఆత్మహత్యలు తీవ్రతరం కావడం కూడా జరుగుతుందని పిటీషనర్లు కోర్టుకు నివేదించారు. ఫలితంగా గౌరవ సుప్రీం కోర్టు ఆహార భద్రతా చట్టం మరియు ఉపాధి హామీ పథకాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల తరువాత మన తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి హామి పథకం ఏ మేరకు అమలవుతుందో చర్చించే ప్రయత్నమే ఈ వ్యాసం.

**ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి గౌరవ సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు స్థూలంగా క్రింది బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటాయి.**

**1. ఉపాధి హామి కార్మికులకు మరింత ఎక్కువ పని కల్పించాలి. కరువు ప్రాంతాలలో సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలి.**

**2. సరైన సమయానికి ఉపాధి వేతనాలు చెల్లించాలి.**

**3. జాప్యం జరిగిన సందర్భాల్లో ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలి.**

ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి గౌరవ సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు స్థూలంగా క్రింది బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటాయి.

1. ఉపాధి హామి కార్మికులకు మరింత ఎక్కువ పని కల్పించాలి. కరువు ప్రాంతాలలో సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలి.

2. సరైన సమయానికి ఉపాధి వేతనాలు చెల్లించాలి.

3. జాప్యం జరిగిన సందర్భాల్లో ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలి.

**1. ఉపాధి హామి కార్మికులకు ఎక్కువ పని కల్పించాలి. కరువు ప్రాంతాలలో సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలి.**

నిజానికి సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సంవత్సరానికి కేటాయించే పని దినాల సంఖ్య రెండు రాష్ట్రాలలోను అంతకంతకూ తగ్గుతూ వస్తుంది.

జామి చెట్టు కింద జాణమ్మా, ఎంత పట్టుకున్నా దొరకదమ్మా? (నీడ)

| 2017-18 (అంచనా) | 2016-17 | 2015-16 | 2014-15 | వివరాలు |
|---|---|---|---|---|
| ఆంధ్ర - 1608<br>తెలంగాణ - 800 | ఆంధ్ర - 1000<br>తెలంగాణ - 1000 | ఆంధ్ర - 1954.5<br>తెలంగాణ - 1356.63 | ఆంధ్ర - NA<br>తెలంగాణ - 1308.71 | పని కల్పించిన కార్మిక దినాలు (లక్షల్లో) |
| ఆంధ్ర - 36<br>తెలంగాణ - 42.6 | ఆంధ్ర - 51.74<br>తెలంగాణ - 41.2 | ఆంధ్ర - 55.23<br>తెలంగాణ - 55.27 | ఆంధ్ర - 47.25<br>తెలంగాణ - 42.42 | ఒక్కొక్క జాబ్ కార్డుపై కల్పించిన సగటు పని దినాలు |
| 14.28 | - | - | - | ఒక్కొక్క కార్మికునికి లభించిన సగటు పని దినాలు |

2017-18 సంవత్సరానికి పని దినాలను 1608/800 లక్షలకు పరిమితం చెయ్యడం వలన ఉపాధి కార్మికులకు 36/42 రోజులకు మించి పని దొరికే అవకాశం లేదు. అసలు లేబర్ బడ్జెట్‌ను పరిమితం చెయ్యడం అనేది ఉపాధి హామీ చట్ట స్ఫూర్తికి విరుద్ధం.

మునుపటి సంవత్సరాలతో పోల్చితే ఈ సంవత్సరం లేబర్ బడ్జెట్టును మరింత తగ్గించడం రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై పలు ప్రశ్నలకు తావిస్తుంది. ఈ వార్షిక లేబర్ బడ్జెట్టును రాష్ట్రం తరుపున సాక్షాత్తూ ముఖ్యమంత్రే అధ్యక్షుడుగా వుండే రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిలే ఖరారు చేస్తుందన్న విషయం మనం మరవకూడదు.

50% లోపల ఫలితాలు సాధించడం ఏమంత గొప్ప విషయం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడాన్ని ఇక్కడ మనం గుర్తు చేసుకోవాలి.

గ్రామ స్థాయిలో ఉపాధి హామి సిబ్బంది లేమి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ (జిల్లా కలెక్టరు) స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడడం అనేవి ముఖ్య సమస్యలుగా పథకాన్ని పీడిస్తున్నాయి. అలాగే వేతనాల చెల్లింపులో జరిగే జాప్యం వలన ఉపాధి హామి కార్మికులు పనిలో పాల్గొనడానికి ఆశక్తి చూపడం లేదు.

**2017-18 సంవత్సరానికి పని దినాలను 1608/800 లక్షలకు పరిమితం చెయ్యడం వలన ఉపాధి కార్మికులకు 36/42 రోజులకు మించి పని దొరికే అవకాశం లేదు. అసలు లేబర్ బడ్జెట్‌ను పరిమితం చెయ్యడం అనేది ఉపాధి హామీ చట్ట స్ఫూర్తికి విరుద్ధం.**

**2. ఉపాధి హామి వేతనాల చెల్లింపులో జాప్యం**

ఉపాధి హామి వేతనాల చెల్లింపులో జాప్యం కేవలం ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ఇంచుమించు దేశం మొత్తం మీద ఒక ప్రధాన సమస్యగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలలో చేస్తున్న జాప్యం వలన వేతనాల చెల్లింపులో ఆలస్యం జరుగుతుంది. దీనివలన వేతనాలు పేరుకు పోతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని నిందించి ఊరుకొంటే బాధ్యత తీరుపోదు. ఎకౌంటులో / పోస్టల్ ఎకౌంటులో వేతనాలు డిపాజిట్ చేయబడిన తరువాత ఉపాధి కూలీల చేతికి ఆ నిధులు చేరడానికి కూడా చాలానే సమయం పడుతుంది. ఉదాహరణకు తెలంగాణాలో జోగులాంబ జిల్లా గట్టు మండలంలో ఎకౌంటులో పైసలు పడిన తరువాత అవి కార్మికుల చేతికి అందడానికి సగటున 25 రోజులు పడుతుందని తెలిసింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చొరవ తీసుకోవడం లేదు.



ప్రభుత్వ పోస్టల్ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలో ఎకౌంటులో పైసలు పడిన తరువాత కూడా 67,52,45,609/- మంది కార్మికులకు అవి చేతికి అందడం లేదు (10/4/2017 నాటి లెక్కలు).



*(మిగిలిన భాగం 22వ పేజిలో చూడండి)*





## జీవనోపాధికి సాంప్రదాయ చేతివృత్తులు - సాంకేతిక అనుసంధానం

తెలుగు నేలపై అనేక గ్రామాలు సాంప్రదాయ హస్తకళలను జీవనోపాధిగా చేసుకొని జీవనాన్ని సాగించుచున్నవి. మనం తరచిచూచినట్లయితే ఈ సాంప్రదాయ హస్తకళలతో తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, ప్రకృతి ఆరాధన, విజ్ఞానం, ప్రకృతి సుభిక్షతలు ఇంకా అనేకం కలగలసి ఉన్నవి. హస్తకళా విధానంలో ఎంతో శాస్త్రీయత ఇమిడి ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిజిల్లాలోను ఎన్నో గ్రామాలు ఈ హస్తకళలకు నిలయంగా ఉన్నవి.

**మారుతున్న జీవన విధానం, వృత్తులలో వస్తున్న ఆధునిక మార్పులు, భారీ పరిశ్రమలు, ప్రపంచీకరణ మొదలగు కారణాల వలన హస్తకళల ప్రాబల్యానికి ముప్పువాటిల్లి, కాలగర్భంలో కలసిపోయే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులలో కులవృత్తులు అంతమొంది ఆయా వృత్తులపై జీవనాన్ని వెళ్ళదీస్తున్న కుటుంబాలకు జీవనోపాధి ఎంతో ఇబ్బందికరంగా మారినది.**

**ప్రస్తుత పరిస్థితి :**

మారుతున్న జీవన విధానం, వృత్తులలో వస్తున్న ఆధునిక మార్పులు, భారీ పరిశ్రమలు, ప్రపంచీకరణ మొదలగు కారణాల వలన హస్తకళల ప్రాబల్యానికి ముప్పువాటిల్లి, కాలగర్భంలో కలసిపోయే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులలో కులవృత్తులు అంతమొంది ఆయా వృత్తులపై జీవనాన్ని వెళ్ళదీస్తున్న కుటుంబాలకు జీవనోపాధి ఎంతో ఇబ్బందికరంగా మారినది. కాలంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా తమ హస్తకళలలో కూడా రూపాంతరత చెందినటువంటి కుటుంబాలు మాత్రం మంచి ఆదాయంతో పాటు పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నాయి. కాలంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా తమ తమ వృత్తులలో మార్పులు చేసుకొని కుటుంబాలు, తమ హస్తకళలను వీడలేక, ఇదే పనిలో ఇమడలేక ఆర్ధికంగా దీనావస్థలో ఉన్నాయి.

హస్తకళలలో భాగంగా, సాంప్రదాయ ఇత్తడి మరియు పోత పని గల గ్రామాల స్థితిగతులను తెలుసుకొనుటకు లయలోని శాస్త్ర సాంకేతిక విభాగం ఒక ప్రయత్నం చేసినది. దీనిలో భాగంలో శ్రీకాకుళం జిల్లాలోని ఇత్తడి పనికి సాంప్రదాయంగా నిలయమైన భుడితిని దానిచుట్టూ ఉన్న గ్రామాలను ఎంచుకున్నది.

**భుడితి, దాని చుట్టూ గ్రామాలు :**

భుడితి సారవకోట మండలంనకు చెందిన చిన్న గ్రామం. ఈ గ్రామానికి ఆనుకొని, అవలింగి, చీడిపూడి అనే గ్రామాలు కూడా ఉన్నవి. ఇక్కడ సుమారు 200 వరకు విశ్వబ్రాహ్మణ

**మంచం మీద ఉన్నంతసేపూ మగడు, కిందికి దిగితే యముడు**

కుటుంబాలు ఇత్తడి, కంచు మొదలగు వస్తువుల తయారిపై ఆధారపడి జీవనోపాధిని పొందుచున్నాయి. ఒకప్పుడు మన తెలుగు వారి పెళ్ళి, సారె మొదలైన వాటిలో భాగంగా ఆడపిల్లకు, ఇత్తడి బిందె, ఇతర ఇత్తడి పరికరాలు ఇచ్చి అత్తవారింటికి పంపేవారు. అందువలన భుడితి పరిధిలో ఉన్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ఇది ఒక నమ్మకమైన, నికరమైన, జీవన విధానంగా ఉండేది. కాలంలో వచ్చిన మార్పుల వలన మన పెళ్ళి, సారె వంటి సాంప్రదాయాల నుండి ఇత్తడి సామానులు తొలగిపోచున్నవి. ఈ సంధికాలంలో భుడితి గ్రామంలో గల విశ్వబ్రాహ్మణ కుటుంబాల జీవనోపాధికి కొరత ఏర్పడినది. అయితే ఇచ్చట నివసిస్తున్న కొన్ని కుటుంబాలు మాత్రం ఆ వృత్తిలోనే క్రొత్తదనాన్ని ఆహ్వానించి, దానికి కొంత సాంకేతికతను జోడించి, ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. అయితే ఎక్కువ కుటుంబాల జీవనోపాధి మాత్రం సమస్యాత్మకమే.



ఇదే సమయంలో స్థానికంగా ఉన్న ఎన్.జి.ఓ.లు ముఖ్యంగా బ్రెడ్స్ వంటి సంస్థలు నాబార్డు లాంటి ప్రభుత్వ సంస్థలు ముందుకు వచ్చి భుడితి గ్రామంలో నిర్వహించిన ఒక దీర్ఘకాలిక (లాంగ్‌టెర్మ్) శిక్షణ వలన సాంప్రదాయ విశ్వబ్రాహ్మణ కుటుంబాలే కాక, మరికొన్ని ఇతర వ్యవసాయ కుటుంబాలు కూడా ఈ వృత్తిని అలవరచుకున్నాయి.

**హస్తకళలు, పోత పని మనుగడ :**

ఇత్తడి, కంచు మొదలగు లోహాలను కరిగించి, దానికి ఒక వస్తు రూపాన్ని ఇవ్వటాన్ని మన గ్రామాల్లో పోతపని అంటాము. ఈ విధంగా తయారు చేసిన వస్తువులపై చేతితో అవసరమయిన నగిషీలు చెక్కుతారు. భూడితిలోని గ్రామస్థాయి ఇత్తడి పరిశ్రమలు మన హస్తకళలకు వన్నె తెచ్చినవి. ఇత్తడి వస్తువుల మీద నల్లటి రంగును అద్దడం ఇక్కడ ప్రత్యేకత.

**ఇత్తడి, కంచు మొదలగు లోహాలను కరిగించి, దానికి ఒక వస్తు రూపాన్ని ఇవ్వటాన్ని మన గ్రామాల్లో పోతపని అంటాము. ఈ విధంగా తయారు చేసిన వస్తువులపై చేతితో అవసరమయిన నగిషీలు చెక్కుతారు. భూడితిలోని గ్రామస్థాయి ఇత్తడి పరిశ్రమలు మన హస్తకళలకు వన్నె తెచ్చినవి. ఇత్తడి వస్తువుల మీద నల్లటి రంగును అద్దడం ఇక్కడ ప్రత్యేకత.**

**ప్రభుత్వ పాత్ర :**

ఈ మధ్య ప్రభుత్వం ఏర్పాటుచేసిన వృత్తి నైపుణ్యతా శిక్షణా సంస్థలేవీ గ్రామస్థాయి హస్తకళలు మనుగడ సాధించటానికి అవసరమైన చర్యలేవీ చేపట్టకపోగా, వృత్తి నైపుణ్యత పేరిట గ్రామంలో యువతను, కార్పోరేటు సంస్థలకు కార్మికులుగా తయారుచేసే పనిలో పడ్డాయి. ఇందువలన గ్రామంలో ఉన్న సాంప్రదాయ కళలు మరుగున పడడమే కాకుండా, వ్యవసాయధారిత పనులలో సహితం మానవ వనరులకు కొరత ఏర్పడి, గ్రామ స్థాయిలో ప్రజలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి.

**ఇత్తడి పని మనుగడ సాధించాలంటే**

1. సాంప్రదాయ ఇత్తడి వస్తువులలో కాలానుగుణంగా మార్పు జరగాలి.
2. గ్రామస్థాయి ఇత్తడి పరిశ్రమలోని వృత్తిదారులకు అనువైన శిక్షణనిచ్చి, వారు ఆధునికతను అందిపుచ్చుకునేటట్లు చూడడం.
3. డిజైన్‌కు అధిక ప్రాధాన్యత నిచ్చి, గ్రామస్థాయిలో మంచి డిజైనర్స్‌ను తీర్చిదిద్దటం.
4. ఇత్తడిలో వెల్డింగ్, బఫింగ్, సోల్డరింగ్, బ్లేజింగ్, అతికింపు మొదలగు పనులకు ఆధునిక పనిముట్లు వాడేటట్లు చూడటం.
5. దేవాలయాలను ఆధునీకరించడాన్ని ఇత్తడి పరిశ్రమకు అనుసంధానం చేయటం.





6. విశ్వబ్రాహ్మణ కుటుంబాల్లో మహిళలకు ఇత్తడి రేకు పరిశ్రమల్లో తగిన తర్ఫీదు ఇవ్వటం.

**లయ సంస్థ కృషి :**

లయ అను ఎన్.జి.ఒ. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా గిరిజనుల అభివృద్ధి కొరకు పని చేస్తుంది. ఇది తన కార్యక్రమాల్లో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలకు కూడా ప్రాధాన్యతను ఇస్తున్నది. సంప్రదాయ వృత్తి నైపుణ్యాల మెరుగుదల శిక్షణలో భాగంగా, ఈ మధ్యనే లయ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల, మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా భుడితిలోని మహిళలు ఇత్తడి రేకు పనిలో నిపుణతను అందిపుచ్చుకొనుటకు శిక్షణను ప్రారంభించారు.

శిక్షణకు వస్తున్న మహిళలలో సుమారు 50 మంది వరకు భుడితి, చీడిపూడి, అవలింగి తదితర గ్రామాలకు చెందినవారు ఉన్నారు. వీరిని వెలుగు సంస్థ & లయ సంయుక్తంగా ఎంపిక చేసాయి. శిక్షణలో పాల్గొంటున్న మహిళలు ఎంతో ఉత్సాహంగా అనేక డిజైన్లను పుస్తకంలో డ్రాయింగ్ చేసి, తరువాత చెక్క మీద ప్రాక్టీసు చేయటం, ఇత్తడి రేకు మీద ప్రాక్టీసు చేయటం చేస్తున్నారు. భుడితి ఇత్తడి వస్తువులకు గల డిమాండును బట్టి చూస్తే శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళలకు ఇచ్చట తప్పక ఉపాధి లభించే అవకాశం ఉంది.

ప్రభుత్వాలు, ప్రజా సంస్థలు, శాస్త్ర సాంకేతిక విభాగాలు, విశ్వవిద్యాలయాలు వృత్తి కళాకారులను ఈ దిశగా ప్రోత్సహించినట్లయితే గ్రామస్థాయిలో నమ్మకమైన సుస్థిరమైన బతుకుదెరువు లభిస్తుంది, అలాగే గ్రామస్థాయి పరిశ్రమలు వర్ధిల్లడమే కాకుండా, మన భూమి, నీరు, గాలి కాలుష్యం కాకుండా, భారీ పరిశ్రమలకు దూరంగా ఉండవచ్చు.



**వేణుగోపాలరావు,** శాస్త్ర & సాంకేతిక విభాగం, లయ

**ప్రభుత్వాలు, ప్రజా సంస్థలు, శాస్త్ర సాంకేతిక విభాగాలు, విశ్వవిద్యాలయాలు వృత్తి కళాకారులను ఈ దిశగా ప్రోత్సహించినట్లయితే గ్రామస్థాయిలో నమ్మకమైన సుస్థిరమైన బతుకుదెరువు లభిస్తుంది, అలాగే గ్రామస్థాయి పరిశ్రమలు వర్ధిల్లడమే కాకుండా, మన భూమి, నీరు, గాలి కాలుష్యం కాకుండా, భారీ పరిశ్రమలకు దూరంగా ఉండవచ్చు.**





**డిబ్బి నిండా ముత్యాలు, డిబ్బికి తాళం? (దానిమ్మకాయ)**




## వార్తలు - విశేషాలు

# కొండ కుమ్మరిని షెడ్యూల్డ్ తెగగా గుర్తించాలి

పాడేరు షెడ్యూల్డ్ ప్రాంతంలోని కొండ కుమ్మరి కమ్యూనిటీ గత నాలుగు దశాబ్దాలుగా తమను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల (ఎస్.టి.) జాబితాలో చేర్చాలని పోరాడుతుంది. నేడు కమ్యూనిటీ మొత్తం కలసి కొండ కుమ్మరి ఎస్.టి. గుర్తింపు సాధనా సంఘం (రి.నె. 896/2014) పేరుతో ఒక సంఘంగా ఏర్పడి, తమ కృషిని కొనసాగిస్తుంది.

కొండ కుమ్మరులు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ జిల్లా పాడేరు ప్రాంతంలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఎప్పటి నుండో వంశ పారంపర్యంగా కుండలు చేసుకొంటూ, వాటిని తమ చుట్టుప్రక్కల వుండే ఇతర ఎస్.టి.లకు వాటిని సరఫరా చేస్తుంటారు. ఈ కొండ కుమ్మరులకు తమ ఆవాసాలలో నివసించే ఇతర తెగలతో పోల్చి చూసినప్పుడు సామాజికంగా, సాంస్కృతికంగా మరియు మతపరంగా ఎన్నో దగ్గరి పోలికలు కన్పిస్తాయి.

ఈ అంశాలను మరియు కొండ కుమ్మరుల నిరంతర అభ్యర్ధనలను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ 1982లో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సమగ్ర సమీక్ష సందర్భంగా ఒక అధ్యయనం చేపట్టింది. ఈ అధ్యయనం, భారత ప్రభుత్వం ఒక కమ్యూనిటీని షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడానికి కావల్సిన అర్హతలన్నీ వీరికి వున్నాయని వెల్లడించింది. ఫలితంగా గిరిజన సంక్షేమ శాఖ కొండ కుమ్మరులను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలని సిఫార్సు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదనను పంపింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సిఫార్సును అంగీకరించింది. (Lr. No. 972-F2/81-4, SW(F2), dt. 31-5-1984). అయినప్పటికీ భారత రిజిస్ట్రార్ జనరల్ అభ్యంతరాల కారణంగా షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల ఉత్తర్వుల (సవరణ) చట్టం, 2005 క్రింద జారీ అయిన ఎ.పి. షెడ్యూల్డ్ తెగల జాబితాలో ఈ కమ్యూనిటీ చేర్చబడలేదు. ఈ ప్రతిపాదన ఒక సరిక్రొత్త ప్రతిపాదన, కావునా ఈ కమ్యూనిటీకి సంబందించిన శాస్త్రీయ (ఎథ్నోగ్రాఫిక్) సమాచారం ఏదీ సిద్ధంగా లేదనేది రిజిస్ట్రార్ ప్రధాన అభ్యంతరం.

**సమర్ధనలు మరియు ఎథ్నోగ్రాఫిక్ నివేదిక :** ఎ.పి. గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ భారత రిజిస్ట్రార్ జనరల్ సందేహాలకు స్పందిస్తూ, కొండ కుమ్మరి జాతి చరిత్ర(ఎథ్నోగ్రఫీ)కు సంబంధించి ఒక సవివరమైన సమాచారం మరియు నివేదిక (R.C. No. 2024/2011/TRI/TEEC, Dt. 21-01-2012) తో పాటు, అభ్యంతరాల నివృత్తికి తగిన సమర్ధనలను కూడా జత చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

**ధర్నా కార్యక్రమం :** అయితే ఈ రోజు వరకూ ఈ వివరణలు, ఎథ్నోగ్రాఫిక్ నివేదిక ఏవీ కూడా భారత ప్రభుత్వానికి చేరలేదు. అంటే కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే ఈ కమ్యూనిటీ ఎస్.టి. జాబితాలో చేర్చబడలేదనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. వీటిని భారత ప్రభుత్వానికి పంపేలా ఎ.పి. ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచడానికి కొండ కుమ్మరి ఎస్.టి. గుర్తింపు సాధనా సంఘం గతంలో ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు వివిధ తాసిల్దారు కార్యాలయాల వద్ద 'ధర్నా కార్యక్రమం' చేపట్టాలని సంఘం నిర్ణయించింది. 2017 ఏప్రిల్ 4 నుండి ఏప్రిల్ 15 మధ్య జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతంలోని 6 తాసిల్దారు కార్యాలయాల (ముంచింగిపుట్, అరకువేలి, హుకుంపేట, జి. మాడుగుల, చింతపల్లి మరియు జి.కె. వీధి) వద్ద దీన్ని నిర్వహించబడాలని సంఘం నిర్ణయించింది. ఆ తరువాత వద్ద 28-4-2017 తేదీన పాడేరు ఐ.టి.డి.ఎ. ఒక మహా ర్యాలీ మరియు ధర్నా జరుప తలపెట్టాము. మా ఈ ప్రయత్నాలకు తోటి సామాజిక కార్యకర్తలు, సానుభూతిపరులంతా సంఘీభావం తెలుపవలసిందిగా కోరుతున్నాము.

**-ఎ. ప్రసాద్, అధ్యక్షుడు,**
వంతాల గుమ్మి, పాడేరు మండలం, విశాఖ జిల్లా - 531 077

# భూమి హక్కుల కోసం ఆదివాసీల విజ్ఞాపన

విశాఖ జిల్లా, రోలుగుంట మండలంలోని మన్యప్రాంత ఆదివాసీలు తమ భూమి హక్కులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని కోరుతూ తేది 03-03-2017న ఒక భారీ ధర్నా నిర్వహించారు. మండలానికి చెందిన కొంతలం, లోసింగి, పెద్దపేట, చటర్జీపురం, సింగరాజుపేట మరియు యర్ర భూపాల (వై.బి.) పట్నం గ్రామాల నుండి 128 మంది ఆదివాసీ స్త్రీ, పురుషులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఢీ-ఫామ్ పట్టాల మంజూరు, అక్రమ డి-ఫామ్ పట్టాల రద్దు, సాగుబడి నమోదు మరియు ఆన్-లైన్ భూమి రికార్డులలో మార్పులు మొదలైనవి వీరి ప్రధాన డిమాండ్లు, ర్యాలీ అనంతరం, తమ విన్నపాలను (మెమోరాండం) రోలుగుంట డిప్యూటీ తాసిల్దారుకు అందజేశారు. వివరాలలోకి వెళితే,



1. కొంతలం గ్రామంలో 130 మంది గిరిజన రైతులు ఎప్పటి నుండో ప్రభుత్వ బంజరు భూములను సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వీరు ఈ భూములపై సర్వే జరిపించి, పట్టాలను మంజూరు చేయవలసిందిగా ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకొన్నా ఫలితం లేని కారణంగా తమకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ ప్రస్తుతం ఈ ర్యాలీని పెద్ద ఎత్తున చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం తక్షణం స్పందించాలంటూ సమస్యను తాశీల్దారు దృష్టికి తీసుకువచ్చారు.
2. లోసింగి గ్రామంలో కొంతమంది స్థానికేతరులకు ఢీ-ఫామ్ పట్టాలను అక్రమంగా మంజూరుచేశారని, ఈ అక్రమ పట్టాలను వెంటనే రద్దు చేసి సాగులో ఉన్న ఆదివాసీలకు పట్టాలను మంజూరు చేయాలని కోరుతూ గతంలో కొంతమంది ఆదివాసీలు తాసీల్దారు కార్యాలయానికి ధరఖాస్తులు చేసారు. దానిపై కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి, సంబంధిత పట్టాదారులెవరూ సాగులో లేని మాట నిజమేనని, సదరు భూముల్లో వాస్తవంగా లోసింగి కోందు గిరిజనులే సాగులో ఉన్నారని నిర్ధారించింది. కానీ ఈ ఢీ-ఫామ్ పట్టాల రద్దుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వీటిని రద్దుచేసి, అసలైన ఆదివాసీ సాగుదారులకు తక్షణం పట్టాలు ఇవ్వాలని వీరు కోరుతున్నారు.
3. పెద్దపేట, లోసింగి, ఎమ్.కె.పట్నం శివారు గ్రామం సింగరాజు పేట గ్రామాలలోని ప్రభుత్వ భూములలో ఎప్పటి నుండో సాగు అనుభవంలో ఉన్న తమ పేర్లను ప్రభుత్వ రికార్డుల్లో (3వ అడంగల్, 13వ కాలమ్) సాగుదార్లుగా నమోదు చేయాలని ఆదివాసీలు డిమాండు చేస్తున్నారు.
4. భూమి రికార్డులకు సంబంధించి ఆన్-లైన్ లో ప్రభుత్వం ఏవైనా మార్పులు చేయదలిస్తే, హక్కుదార్లమైన మాకు ముందుగా ఆ విషయాన్ని, అలాగే ఏ కారణం చేత చేస్తున్నారో తెలియపరచి, అప్పుడు మాత్రమే మార్పులు చేయాలి. కానీ చాలా సందర్భాల్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం తన ఇష్టానుసారం ఈ మార్పులు చేసుకొంటూ పోతుంది. ఇకనైనా ఈ పరిస్థితిని నిరోధించి, మార్పులు చేసే టప్పుడు తమకు తప్పక తెలియజేయాలని ఈ ఆదివాసీలు కోరుతున్నారు.



తమ సమస్యలను మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చే క్రమంలో ఆదివాసీలు ఊరేగింపుగా మండల ఆఫీసుకు వచ్చి, తమ మెమోరాండంను డిప్యూటీ తాసీల్దారుకు సమర్పించారు. సమస్యలను పరిశీలించిన ఆయన సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**జి. బాలు**, సెక్రటరీ, విశాఖజిల్లా, ఎ.పి.వి.వి.యు.
సెల్ : 9948084888

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ సమస్యపై లయ సంస్థ నిర్వహించిన అవగాహన తరగతుల సందర్భంగా డి. భీమవరం మరియు పనసలపాలెం విద్యార్థులు వ్రాసిన నినాదాలు మరియు గీసిన చిత్రాలు
(సమాచారం లోపలి పేజీల్లో)



- వనం కోసం మనం
- వన రక్షణ – మన రక్షణ
- జల సంరక్షణ, జన సంరక్షణ
- పచ్చని చెట్టు – ప్రగతికి మెట్టు
- చెట్లుంటే క్షేమం, లేకుంటే క్షామం
- చెట్లు పెంచండి, ఆరోగ్యంగా ఉండండి
- పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
- చెట్లు నాటుదాం, కాలుష్యాన్ని నివారిద్దాం
- పచ్చదనం, పరిశుభ్రత ప్రగతికి సోపానాలు
- మొక్కకు నీరు ప్రాణం, మనకు గాలి ప్రాణం
- పొలం గట్ల మీద చెట్లు, రైతు ఆదాయానికి మెట్లు
- చెట్లను పెంచుదాం, ప్రాణ వాయువును పొందుదాం
- మొక్క ప్రాణం పోస్తుంది, కాలుష్యం ప్రాణం తీస్తుంది
- కాలుష్యాన్ని నివారించు, పర్యావరణాన్ని ప్రేమించు
- ఒక చెట్టును నరకాలంటే వంద మొక్కలను నాటాలి
- ప్లాస్టిక్కును అరికడదాం, ప్రాణులను కాపాడుకొందాం
- పర్యావరణాన్ని రక్షించండి, భావి తరాన్ని కాపాడండి
- ఇంకుడు గుంతలు త్రవ్వండి, నీటి నిల్వలు పెంచండి
- మనం మొక్కల్ని పెంచితే, అవి మనల్ని పెంచుతాయి
- మనిషి ఆయువు పెరగాలంటే, పర్యావరణాన్ని కాపాడాలి
- ప్రకృతిని ఆస్వాదించాలంటే, ప్రేమతో మొక్కలను పెంచాలి
- సహజ వనరును రక్షిద్దాం! పుడమి తల్లిని కాపాడుదాం !!
- పర్యావరణాన్ని మనం కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది
- చేయి చేయి కలిపితే శ్రమ శక్తి, చినుకు చినుకు కలిస్తే జల శక్తి
- మనం మొక్కను పెంచితే, అది మన ఆయువును పెంచుతుంది
- అంతరించిపోతున్న జంతువులను కాపాడుకొందాం, ప్రకృతిని రక్షిద్దాం
- గ్రీన్ హౌస్ వాయువులకు ఉండాలి హద్దు, ఆక్సిజన్ మనకెంతో ముద్దు



